# భాషలు-బోధనా శాస్త్రం

# PEDAGOGY OF LANGUAGES

SCERT TELANGANA

## అవలోకనం

భాషా బోధనాంశాల గురించిన ఈ మాడ్యుల్ రాష్ట్ర స్థాయి విషయనిపుణుల మరియు కీలక రిసోర్స్ పర్సన్లకు, భారతీయ నేపథ్యంలో వైవిధ్యభరితమైన భారతీయ భాషా ప్రక్రియలు, భాష ద్వారా విద్యాప్రగతి , భాషలు మరియు భాషను బోధించే విధానాలు,మదింపు మొదలగు విషయాలను గురించి అవగాహన కల్పిస్తుంది.

## ప్రాథమికంగా మాడ్యూల్ యొక్క లక్ష్యాలు :

భాషాభ్యసనం, భాషా బోధనపద్ధతులు గురించిన చర్చ మరియు ప్రతిస్పందనల కొరకు కొన్ని అంశాలను ఈ మాడ్యూల్ అందిస్తుంది. ఇది తరగతి గది యొక్క పరిస్థితులను వివిధ కార్యకలాపాలను మరియు హిందీ / మాతృభాష మరియు ఆంగ్లంలో నేర్చుకున్న విభిన్న నైపుణ్యాలను వివరిస్తుంది. ప్రాథమిక దశకు సంబంధించిన అభ్యసన యొక్క తొలిదశను కూడా ఇది వివరిస్తుంది. లింగవివక్షత, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను ఇతరులతో చేర్చడం లాంటి అంశాలను పరిష్కరించడం కొరకు ఆలోచించే విధంగా మరియు అచరించాల్సిన వ్యూహాలను ఈ మాడ్యూల్ అందిస్తోంది. వైవిధ్యభరితమైన అనేక సందర్భాల్లో విభిన్న భారతీయ భాషల బోధనలోని ఆలోచనలు, కార్యకలాపాలు మరియు ప్రక్రియలు స్వీకరించవచ్చు అనితెలుపుతుంది. మాడ్యూల్ తుది విభాగం అభ్యసనను మరియు వినియోగదారుల పరిపుష్టిని ,మదింపు చేసే ప్రయత్నాన్ని సూచిస్తుంది. మాడ్యూల్ రూపం స్థూలంగా దిగువ పేర్కొన్న విధంగా ఉంటుంది-

- భాషాభ్యసనం, అభ్యసనలో భాష యొక్క ప్రాధాన్యత, భారతదేశంలో భాషాభ్యసనం – బోధనా పరిస్థితులు, భాషా-విద్యా విధానం, త్రిభాషా సూత్రం మరియు బహుళభాషావాదం.
- ప్రథమ, ద్వితీయ, తృతీయ భాషగా భాషలను బోధించడం.
- భాషా బోధన యొక్క లక్ష్యాల అభ్యసన ఫలితాలను సాధించడం.
- భాషా నైపుణ్యాలను బోధించడం వినడం, మాట్లాడడం, చదువడం, రాయడం, వ్యాకరణం బోధించడం, పదజాలం మరియు ఆంగ్లం మరియు హిందీ / మాతృభాష భాషలలో దృష్టాంతాలతో కూడిన సాహిత్యంపై అవగాహన కలిగించడం.
- భాషా మదింపు మరియు దాని ప్రక్రియలు-నిరంతర మదింపు, సమవయస్కుల మదింపు, స్వీయ మదింపు మరియు ఫలితాలు నివేదించడం.

జాతీయ మరియు విద్యా సంబంధిత అంశాలను పరిష్కరించడం అంటె :

- లింగ, ప్రత్యేక అవసరాలు, బహుళభాషావాదం, భిన్నత్వం మొదలగువాటిని చేర్చడం ద్వారా బోధనాభ్యసన ప్రక్రియలను సమ్మిళితంగా మార్చడం వంటివి.

కరదీపిక
10

## అభ్యసన లక్ష్యాలు

భాషా బోధనా శాస్త్రం యొక్క ఈ మాడ్యూల్, రాష్ట్ర స్థాయి విషయనిపుణులు / మాస్టర్ ట్రైనర్ లకు సహకరిస్తుంది.

- భాషా విద్య యొక్క వివిధ భావనలను అర్థం చేసుకోవడం, భాషా అభ్యసన స్వభావం, అభ్యసనలో భాష యొక్క పాత్ర, బహుళభాషావాదం ఒక వనరు మరియు వ్యూహం, భాషావిద్యా విధానం, భారతీయ పరిస్థితుల్లో భాషా బోధన యొక్క లక్ష్యాలు, భావనలు మరియు (ఫిలాసఫీ ఆఫ్ నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్-2005.) జాతీయ విద్యాప్రణాళిక చట్రం 2005 యొక్క తాత్త్వికత.
- ఉపాధ్యాయులు సమ్మిళిత . సమీకృత భాషానైపుణ్యాల విధానాన్ని అక్షరాస్యత గణన, భాషాభ్యసనంలో వినియోగించడం గురించి తెలుసుకోవడం, పిల్లల వ్యక్తీకరణ నైపుణ్యం పెంపొందించుట కొరకు సందర్భోచిత కార్యకలాపాల్లో పిల్లలను నిమగ్నం చేయడం, ప్రామాణికమైన పుస్తకాలను అందించడం, మదింపు ప్రక్రియలను ఒక ఉపగమంగా భావించడం.
- వివిధ దశల్లో భాషా బోధనాభ్యసనం కొరకు అభ్యసన ఫలితాలను సాధించడానికి వీలుగా మరియు బోధనా ప్రక్రియలను ప్రణాళికలను రూపొందించడం.
- భాషా నైపుణ్యాలు-వినడం మరియు మాట్లాడటం, చదువడం, రాయడం మరియు వ్యాకరణం, పదజాలం వంటి వాటిని బోధించడం, భాషా బోధనకు సంబంధించిన వివిధ వ్యూహాలను ఉపయోగించే విధంగా ఉపాధ్యాయులను చైతన్య పరచడం.
- అభ్యాసకుడు, లింగ వివక్ష, ప్రత్యేక అవసరాలు, సమ్మిళిత తరగతి గది, పాఠశాల ఆధారిత పూర్వ - వృత్తి విద్య మరియు దానికి సంబంధించిన సమస్యలను తెలుసుకోవడం, సాధారణ అంశాల గురించి అవగాహన ఏర్పరుచుకోవడం,
- నిరంతర మూల్యాంకన ప్రక్రియలను మరియు వ్యూహాలను అర్థంచేసుకోవడం, అభ్యసన ఫలితాలను నమోదుచేయడం మరియు తరగతి వారీగా వివిధ విషయాలలో అభ్యసన ఫలితాలు సాధించడం కొరకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంపొందించేలా చూడడం.

### భాష మరియు అభ్యసన :

### భారతదేశంలో భాషాభ్యసన పరిస్థితులు :

మనుషులందరికీ, సమాజానికి భాష ఒక ఆవశ్యకమైన భాగం. ప్రతి పిల్లవాడు తన మాతృభాష/మొదటి భాషను సహజంగా, ఎలాంటి తీవ్రమైన ప్రయత్నం చేయకుండానే నేర్చుకుంటాడు. ఇది మానవుడు భాషలు నేర్చుకునే సహజ ప్రవృత్తులు మరియు లక్షణాలను తెలుపుతుంది. మనము పెరిగే కొద్దీ నియత లేదా అనియత పద్ధతుల్లో మరెన్నో భాషలను నేర్చుకుంటాం. భాషలు ఎలా నేర్చుకుంటాం? భాషా అభ్యసనం లేదా పొందడంలో, పిల్లల పరిశీలన, వర్గీకరణ, తయారీ మరియు వాటి ధృవీకరణ వంటి విధానాలను అమలుపరచవచ్చు. విద్యలో భాష యొక్క పాత్రను పూర్తిగా ప్రశంసించడం కొరకు, భాష యొక్క స్వభావంపై సంపూర్ణ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి. జీవితం మరియు సమాజంలోని ఇతర అంశాలతో దానికిగల అంతఃస్సంబంధం గురించి

SCERT TELANGANA

తెలుపుతుంది. భాషా అభ్యసన గురించిన ఊహలు మరియు భాష నేర్చుకునే ప్రయత్నంచేసే లేదా అభ్యసించే వారికి ఏవిధంగా మద్దతు కల్పించగలమో తెలుపుతుంది. భారతదేశం అనేక భాషలను కలిగి ఉన్నది మరియు ఒక సాధారణ భారతీయ తరగతి గదిలో బహు-భాషలను మాట్లాడేవారిని చూడవచ్చు. పిల్లలు తమ మాతృభాషతో పాఠశాలకు వచ్చి, ఒకేసారి లేదా తరువాత రాష్ట్ర లేదా ప్రాంతీయ భాషను నేర్చుకుంటారు. ఇంగ్లిష్ వంటి విదేశీ భాషను కూడా నేర్చుకుంటారు, దీనిని భారతదేశంలో చాలా ప్రాంతాల్లో ద్వితీయ భాషగా భావిస్తున్నారు. తరగతి గదుల్లో భాషను ఎలా నేర్చుకుంటున్నారు, భాషను నేర్చుకొనుటకు ఎలాంటి పరిస్థితులున్నాయి అనే విషయంపై భాషోపాధ్యాయులుగా మనం అవగాహన చేసుకోవాలి, ప్రతిస్పందించాలి. ఇందుకు మనమే కొన్ని ప్రశ్నలు వేసుకొని జట్లలో చర్చిద్దాం.

**చర్చించండి మరియు ప్రతిస్పందించండి :**

- మీరు మీ మాతృభాష ఎలా నేర్చుకున్నారనే విషయం మీకు గుర్తుందా!
- మీ మొదటి/మాతృభాషా అభ్యసన అనుభవాలకు చెందిన ప్రత్యేక వివరాలు / సందర్భాలను గుర్తు చేసుకొని రాయండి? మీ ద్వితీయ భాష అభ్యసన అనుభవాలను రాయడానికి ప్రయత్నించండి?
- మాతృభాష మరియు ద్వితీయ భాష యొక్క రెండు అభ్యసన అనుభవాల మధ్య తేడాను మీరు ఏమనుకుంటున్నారు? నేర్చుకునే దశలు అన్నీఒకేలా ఉన్నాయా?
- తరగతి గదిలో సబ్జెక్టులు మరియు భాషాబోధనాభ్యసనకు పిల్లల భాషలను మనం ఉపయోగించవచ్చా?

మన పిల్లలు పాఠశాల్లో ప్రవేశించగానే వారు ఒక భాషతో, వారి మాతృభాష తో వస్తారు. వారి వయసు, జ్ఞానాత్మక స్థాయిని బట్టి వారికి వారి భాష బాగా తెలుసు. వీరు తమ భాషలో ఎవరితోనైనా సంభాషించగలరు. భాషా బోధకులుగా, పిల్లలకు భాషాపరమైన అవగాహన, జ్ఞానాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలుసుకొని, మొదటి భాషను మరింతగా అభ్యసించేలా చేసి, ద్వితీయ, తృతీయ భాషా అభ్యసనకు తోడ్పాటు అందించాలి. పదాలు మరియు పదాల మధ్య శబ్దాలు ఎలా ఏర్పడతాయి? అనే విషయాలను నేర్చుకుంటున్న అభ్యాసకులకు భాషాపరమైన అవగాహన ఉండాలి. వారు ఉపయోగించే భాష అంతర్గత వ్యాకరణ నియమాలకు లోబడి ఉంటుంది. కలిగి ఉన్నారు మరియు దానిని ఎలా ఉపయోగించాలో తెలుస్తుంది. ఐతే దీనివల్ల వారికి వ్యాకరణ నియమాలు బాగా తెలిసినట్టు కాదు. పిల్లలు తమ తరగతి గదిలో ప్రవేశించాక , ఇంగ్లీష్ లేదా ఏదైనా ద్వితీయ భాష వంటి రెండో/కొత్త భాషను నేర్పుట కొరకు ముందుకు సాగాల్సి ఉంటుంది.

**బహుళభాషావాదం**

- భారతీయ గుర్తింపుకు రాజ్యాంగబద్ధత కల్పించాలి
- బహుళభాషావాదం అనేది ఒక సహజ దృగ్విషయం, ఇది జ్ఞానాత్మక సర్దుబాటు మరియు విద్యావిషయక సాధనకు సానుకూల భావనకు సంబంధించినది.
- ఇటీవలి అనేక అధ్యయనాలు జ్ఞానాత్మక అభివృద్ధి మరియు విద్యావిషయక సాధనకు ద్విభాషావాదం (బైలింగ్వలిజం)యొక్క అనుకూల సంబంధాన్ని సమర్థవంతంగా తెలియచేశాయి.

SCERT TELANGANA

- ద్విభాషా సామర్థ్యం ఉన్న అనేక భాషల మీద పట్టు ఉండటమే కాకుండా విద్యాపరంగా మరింత సృజనాత్మక మరియు సాంఘిక సహనం కల్గి ఉంటారు.
- వారికి ఉన్న భాషానైపుణ్యాల యొక్క విస్తృత పరిధి వల్ల వారు వివిధ సామాజిక పరిస్థితులను చర్చించగలరు.
- ఇప్పుడు మనం బహుభాషా వాదం, జ్ఞానాత్మక పెరుగుదల మరియు విద్యార్జనకు మధ్య సానుకూల సంబంధం కల్గి ఉంది అని తెలుసుకున్నాం! కాబట్టి మనం పాఠశాలలల్లో బహుభాషా వాదాన్ని అమలు పరచాల్సిన అవసరం ఉంది.

తరగతి గదిలో బహుభాషా వాదాన్ని అమలుపరచుటకు అభ్యాసకుల భాషను మరియు జ్ఞానాన్ని ఒక వనరుగా భావించాలి. ఇది L1 (మాతృభాష) మరియు ఇతర భాషల జ్ఞానానికి మధ్య ఒక వంతెన నిర్మించడానికి దోహదపడుతుంది. బహుభాషావాదానికి తరగతి గది మొత్తం ఒక బలమైన వనరుగా ఉంటుంది.




## ప్రథమ, ద్వితీయ, తృతీయ భాషగా భాషలు నేర్చుకోవడం

ప్రథమ భాష / మాతృభాషను ప్రయత్నపూర్వకంగా నేర్చుకుంటున్నాననే విధంగా కాకుండా సహజవాతావరణంలో నేర్చుకుంటారని మనకు తెలుసు. రెండవ లేదా విదేశీ భాషా బోధనాభ్యసన పరిస్థితుల విషయంలో ఇది వర్తించదు. అభ్యాసకునికి సహజంగా భాష, నేర్చుకునేందుకు ఇంటివాతావరణం అందుబాటులో ఉండదు. దీనివల్ల అభ్యాసకులు పరిమిత సమయంలో భాషాభ్యసనలో పాల్గొనడం ద్వారానే భాషను నేర్చుకునేవారికి నెలకొన్నది. ఆంగ్ల భాషా బోధన–భారతదేశంలో ఆంగ్లేతర మాధ్యమంలో, లేదా అల్ప వనరులతో కూడిన ఆంగ్లమాధ్యమాలలో, లేదా ఏదైనా ఇతర భారతీయ భాషా మాధ్యమాలలో, ఏదైనా ప్రాంతంలో భాష ఆధిపత్యం లేని (హిందీయేతర భాష మాట్లాడే రాష్ట్రాలలో హిందీ లాగా) ఇలాంటి పరిస్థితులకు ఉదాహరణలుగా భావించవచ్చు. బోధనాభ్యసన వ్యూహాలు, ప్రక్రియల ద్వారా భాషను ప్రథమ, ద్వితీయ లేదా తృతీయ భాషగా నేర్చుకోవడాన్ని డిమాండ్ చేయవచ్చు. ఒక భాషను ప్రథమ భాషగా నేర్చుకోవడానికి విద్యాప్రణాళిక మరియు బోధనాసామగ్రి,

SCERT TELANGANA

ప్రామాణికమైన సాహిత్య మరియు సాహిత్యేతర గ్రంథాలపై కేంద్రీకరించడం, వైవిధ్యభరితమైన మరియు డిమాండింగ్ వున్న సందర్భంలో నేర్చుకోవడం ద్వారా భాషను విస్తృతంగా ఉపయోగించడానికి వీలు కలుగుతుంది. ద్వితీయ భాష నేర్పుతున్న సందర్భాల్లో పిల్లలకు భాషను పరిచయం చేయడం నుంచి ప్రారంభం కావాలి, తరువాత భాషా నైపుణ్యాలను మరింత పెంపొందించడానికి అవకాశం కల్పిస్తే పిల్లలు భాషను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తారు. పై రెండు సందర్భాలలో ఒక భాషను అభ్యసించడం (నైపుణ్యాల పరంగా మరియు వ్యాకరణ సముపార్జన) రెండోభాషకు అనుకూలమౌతుంది. ఒక విధంగా చెప్పాలంటే, పిల్లల్లో భాషాకౌశలం ఏ భాషా భ్యసనానికైనా పునాదిగా పనిచేస్తుంది. భారతీయ భాషలు ఒకే భాషా సముదాయంలో రెండవ లేదా మూడవ భాషగా, ఇతర భాషా సముదాయ పరిస్థితులలో కూడా రెండు సందర్భాలును చూడవచ్చు.

హిందీ, ఉర్దూ లేదా ఇతర ఏ భారతీయ భాష అయినా కూడా ఇతర ప్రాంతాలలో ద్వితీయ, తృతీయ భాషగా బోధించబడుతుంది. ఉదాహరణకు, హిందీ దక్షిణాది రాష్ట్రాలలో మరియు ఈశాన్య రాష్ట్రాలలో అది మూడోభాషగా వుంది. భాషా బోధనకు సంబంధించిన సామగ్రి మరియు బోధనాప్రక్రియలు హిందీ ప్రాంతాలలో ఒక విధంగా ఉంటే, దీనిని ద్వితీయ లేదా తృతీయ భాషగా బోధించుటలోని పరిస్థితుల్లో వ్యత్యాసం ఉంది. ప్రథమ భాషతో పోలిస్తే ద్వితీయ, తృతీయ బోధనాభ్యసన పరిస్థితుల్లో వ్యత్యాసం ఉంటున్నది. ఇతర ఉదాహరణల్లో ఒడిశా, సిక్కిం, నాగాలాండ్, మణిపూర్, జార్ఖండ్, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల్లో గిరిజన/మైనర్ భాషా పరిస్థితులను చెప్పుకోవచ్చు. సిక్కిం రాష్ట్రాన్ని ఉదాహరణగా తీసుకుందాం, ఇక్కడ బోధనా మాధ్యమం ఆంగ్లం మరియు అధికారికంగా ప్రథమ భాషగా ఆంగ్లం ఉంది. పిల్లల మాతృ భాషను రెండవ భాషగా మరియు హిందీని మూడవ భాషగా నేర్చుకుంటున్నారు. దీనివల్ల భాషా తరగతి గది చాలా క్లిష్టంగా ఉంటుంది. ఆంగ్లం పాఠశాల వాతావరణం వెలుపల లేదు, కానీ మొదటి భాషగా మరియు ద్వితీయ భాషగా పరిగణించబడుతోంది, మాతృభాష రెండవ భాషగా పరిగణించబడుతుంది. ఈ పరిస్థితిలో ఉపాధ్యాయుడు తన పాఠ్యబోధన ప్రణాళిక ఎలా తయారుచేసుకోగలడు?

### చర్చించి, ప్రతిస్పందించాలి :

- పిల్లలు ద్వితీయ లేదా తృతీయ భాషను నేర్చుకోవడానికి ముందే వారికి అప్పటికే వారు వారి మొదటి మాతృభాష (ప్రథమ భాష) మీద పట్టు కలిగి ఉంటారు. మొదటి భాషలోని అక్షరమాలలోని అక్షరాలు వారికి తెలుసు, ప్రథమ భాషలో మాట్లాడుతారు. చదువగలుగుతారు. అంటే ఉపాధ్యాయుడు తృతీయ భాషకు చెందిన పదాలు, అక్షరాలను రాయడం నేర్పడం ప్రారంభించవచ్చా?
- మీ రాష్ట్రంలో ఎన్ని భాషలు నేర్పుతారు లేదా అందిస్తారు? మీ రాష్ట్రంలో త్రి భాషా సూత్రాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని మీరు భావిస్తున్నారా?

### విద్యాప్రణాళిక అంతటా భాష : నేర్చుకోవడంలో భాష యొక్క ప్రాధాన్యతను ప్రోత్సహించడం :

ప్రతి ఉపాధ్యాయుడు భాషా ఉపాధ్యాయునిగా ఉండాలి. ఎందుకంటే వివిధ విషయాలను బోధనాభ్యసనంలో భాష ముఖ్యపాత్ర పోషిస్తుంది. విజ్ఞానశాస్త్రం, పరిసరాల విజ్ఞానం, సాంఘికశాస్త్రం, గణితం మొదలగునవి నేర్చుకుంటూనే భాష నేర్చుకోవడం జరుగుతుంది. భాష ద్వారా వివిధ భావనలు మరియు విషయాలను అర్థంచేసుంటారు. వివిధ సబ్జెక్టులలోని పాఠ్యాంశాలు కృత్యాలను గురించి ప్రణాళిక చేసేటప్పుడు భాష గురించి

కూడా దృష్టిపెడితే విషయాలతోపాటు భాషకు కూడా ప్రయోజనం చేకూరుతుంది. విషయవారీగా ఇతివృత్తాల ఆధారంగా పనిచేయడం వల్ల వివిధ విషయాలకు సంబంధించిన బోధనాభ్యసనంతోపాటు భాష నేర్చుకోవడం కూడా వృద్ధి చెందుతుంది. అర్థవంతమైన సందర్భోచిత పరిస్థితుల్లో భాషను ఉపయోగించినప్పుడు అభ్యాసకులు పూర్తిగా నిమగ్నమయితే అభ్యసనం ప్రామాణికం అవుతుంది. విద్యా ప్రణాళికలో భాషా అభ్యసనం జరగాలనే లక్ష్యాన్ని కలిగి ఉన్న రెండు కృత్యాలు కింద ఉన్నాయి.

***మొదటి పని :***

విద్యార్థులు నాలుగు జట్లుగా వెళ్ళి వారి చుట్టుప్రక్కల వారి నుండి 'నీరు' అనే ఇతివృత్తానికి చెందిన పదాలను, వారు పదబంధాలను గమనించి సేకరించమనాలి. అభ్యాసకులు ఈ పదాలను మరియు పదబంధాలను చార్ట్ మీద రాసి తరగతి గది గోడలపై ప్రదర్శించాలి. ఇ.వి.ఎస్., సైన్సు, సోషల్ సబ్జక్టులలోని సమాచారం, సేకరించిన పదాలు, పదబంధాల ఆధారంగా ప్రతి జట్టు కూడా పేరాగ్రాఫులను రాయవచ్చు.

***రెండవ పని :***

ప్రాజెక్టుపని వివిధ సబ్జక్టుల సమాహారం. అభ్యాసకుడు ఈ విధమైన అనుభూతికి లోనైతాడు. దీనికి సంబంధించిన ఉదాహరణను పరిశీలించండి.

- **ఒక చారిత్రక ప్రదేశాన్ని సందర్శించుటకు ప్రణాళిక చేయడం.**
- **సబ్జెక్టులు :** భూగోళం (జాగ్రఫీ), చరిత్ర (హిస్టరీ), భాష.
- **భాషా నైపుణ్యాలు :** వినడం, మాట్లాడటం, చదువడం, రాయడం, విశ్లేషించడం మరియు విమర్శానాత్మక ఆలోచన.

అభ్యాసకులు జట్లుగా దగ్గరలో ఉన్న పర్యాటక స్థలానికి వెళ్ళడానికి ప్రణాళిక చేసుకోవడం. వీరు ప్రయాణానికి సిద్ధం కావాలి. వాహనాన్ని ఏర్పాటుచేసుకోవడం, బస్ లేదా ట్రైన్ టిక్కెట్‌లు, హొటల్/గెస్ట్ హౌసేస్ కు సంబంధించిన వాటిని బుక్ చేయడానికి మార్గదర్శకత్వం చేయవచ్చు.

**ఉపాధ్యాయుడు విద్యార్థులు దిగువ పేర్కొన్నవాటిని గమనిస్తారు మరియు నమోదు చేస్తారు**

- భౌగోళిక ప్రదేశం
- వాతావరణం మరియు వాతావరణం
- చారిత్రక ప్రాధాన్యత
- నిర్మాణాలు (ఆర్కిటెక్చర్), కళలు మరియు సౌందర్యం
- ఆ పరిసరాలలో మాట్లాడే భాష
- సైన్ బోర్డులపై లభ్యమయ్యే సమాచారం
- పర్యావరణ సంబంధిత సమాచారం – చెత్తబుట్టలు, పచ్చదనం, పబ్లిక్ వాష్ రూమ్‌లు మొదలగునవి. విహారయాత్ర తరువాత, అభ్యాసకులు తాము రాసుకున్న వివరాలను ఇతర జట్లతో పంచుకోవడం, పంచుకొన్న వారి అనుభవాలను నివేదిక / వ్యాఖ్యానం లేదా కథ రూపంలో రాయడం.



SCERT TELANGANA

**ఆంగ్ల భాషా పరిచయానికి ఒక ఉపాధ్యాయురాలు ఏం చేసిందో చూద్దాం!**

**ఉపాధ్యాయురాలు చేసిన ప్రయత్నం**

శ్రీమతి రేఖా రాణి ఉత్తర ప్రదేశ్ లోని నాసిర్‌పూర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1వ తరగతి మరియు 2వ తరగతి బోధిస్తుంది. పిల్లలు తమ మాతృభాషలో మరియు ఇంగ్లిష్ లో మాట్లాడుటకు కావలసిన నమ్మకాన్ని కలిగించేందుకు ఆమె సహకరిస్తుంది. ఆమె తన పిల్లలను తమ మాతృభాష మరియు ఆంగ్లంలో గేయాలు పాడేలా చేస్తుంది. ఆమె ఒక కాగితంపై వస్తువుల పేర్లను పెద్దగా పెద్ద అక్షరాల్లో రాస్తుంది. వాటిని గోడలపై అతికిస్తుంది. తద్వారా పిల్లలు వస్తువుల యొక్క పేర్లను గమనిస్తారు మరియు వాటిని ఉపయోగిస్తారు.

ఆమె కొన్ని నియమాలను కూడా పాటిస్తుంది

*ఉదాహరణకు : నేను లోపలికి రావచ్చా?*

*ఎలా ఉన్నారు?*

*నేను మీ పెన్నును తీసుకోవచ్చా?*

*నేను టాయిలెట్ కు వెళ్లనా?*

*మీ బ్యాగు ధర ఎంత?*

*మీరు బల్బ్ స్విచ్ ఆఫ్ చేయండి ?*

*మీరు నన్ను క్షమించాలి!*

*నిశ్శబ్దంగా ఉండండి?* మొదలగునవి.

ఆమె తన పిల్లలందరూ తరగతి గదిలో, పాఠశాలలో ఉండే వస్తువులు, వస్తువుల పేర్లను ఇంగ్లీష్, హిందీ భాషల్లో రాయమనేది. డోర్, విండో, టేబుల్, బ్లాక్ బోర్డ్, రూఫ్, వాటర్ పాట్ మొదలైన వస్తువుల పేర్లు ఉంటాయి. ఇవి పూర్తి వాక్యాల్లో రాసి ఉంటాయి . ఇది ఒక తలుపు . ఇవి కిటికీలు మొదలగునవి. "ఇది నా పిల్లలు స్వయంగా భాషాపదాలు, పదబంధాలు, అర్థాలను నేర్చుకొనుటకు సహాయం చేస్తుంది" అని ఆమె చెప్పింది. ఉదాహరణకు నేను టాయిలెట్‌కు వెళ్ళనా? ఇక్కడ పిల్లలు దీనిని ఒక అభ్యర్థనగా అని అర్థం చేసుకుంటారు కాని వ్యాకరణ సూత్రాలు కాదు. పదాల అర్థం తెలిసిన తరువాత వ్యాకరణ అవగాహన సొంతంగా అభివృద్ధి చేసుకోవచ్చు. ఇంగ్లిష్ లో వస్తువులు మరియు వస్తువుల పేర్లను "పరిసరాలలోని భాషను, దాని వినియోగాన్ని వీక్షించటానికి ఇది దోహదపడుతుంది" అని ఆమె చెప్పింది.

***సుసంపన్నమైన భాషావాతావరణాన్ని సృష్టించడం :***

భాషను బాగా నేర్చుకోవడానికి పిల్లలు అర్థవంతమైన సందర్భాల్లో భాషను ఉపయోగించాల్సి ఉంటుంది. ఇది 'ఎలా పనిచేయాలో నేర్చుకోవడం, చేయడం ద్వారా నేర్చుకోవడం 'అని చెప్పవచ్చు. ఏ ఒక్కరు నీళ్లలోకి దిగకుండా ఈదడం, ప్రయత్నించకుండా ఈత నేర్చుకోలేరు. భాష నేర్చుకోవడం వల్ల పిల్లలు తాము గమనించి, గుర్తించిన (కొత్త) భాషకుసంబంధించిన పదాలను వినియోగించడానికి అవకాశం కల్పించాలి. పైన చర్చించిన సందర్భంలో పిల్లలకు భాష గురించిన, పదాల గురించిన నిర్మాణంగానీ, నియమాలుగానీ తెలియవని ఆ

SCERT TELANGANA

ఉపాధ్యాయురాలికి తెలుసు. కాని, ఆ పిల్లలకు వాటి భావం గ్రహించారని తెలుసు. ఒక సందర్భంలో భాషను అర్థవంతంగా ఉపయోగించడమే దీని ఉద్దేశం. పదబంధాలు మరియు వాక్యాలను ఉపయోగించే ప్రక్రియల్లో భాగంగా (మనం వాటిని 'భాషాభాగాలు' అని పిలవచ్చు) పిల్లలు ఎలాంటి ఆందోళనా లేకుండా నేర్చుకుంటున్నాము అని తెలియకుండానే భాషను నేర్చుకుంటారు మరియు వారి సంభాషణల్లో వాటిని యాదృచ్ఛికంగా ఉపయోగిస్తారు. (ఇన్ పుట్ రిచ్ ఎన్విరాన్ మెంట్) ఇలాంటి పరిపుష్టి కలిగిన భాషావాతావరణంలో పిల్లలు 'ఎక్కడ భాషను చూసినా, గమనించినా, పిల్లలు ఉపయోగించినా, భాష నేర్చుకోవడానికి సహకరిస్తుంది, భాషలో ప్రావీణ్యత పెంపొందుతుంది. తరగతి గదిలో కేవలం భాషావాతావరణానికి పరిపుష్టి కలిగిస్తే సరిపోదు, పిల్లలు తమ తోటివారితో మరియు ఉపాధ్యాయులతో, పరస్పరం తప్పనిసరిగా మాట్లాడాలి. సమయంలో వారికి ఇవ్వబడ్డ దానికంటే ఎక్కువ ప్రయోజనాల కొరకు భాషను ఉపయోగించడం కూడా అవసరం. ఉపాధ్యాయుడి భాష, పాఠ్యపుస్తకాలు మరియు అనుబంధ సామగ్రి వంటి ముద్రిత సామగ్రి కూడా పిల్లలు పరస్పర సంభాషణల కొరకు మద్దతు లభించేలా ఉండాలి. తోటివారితో పరస్పరం సంభాషించడం, టీచర్లు మరియు ఇతరులతో భాషను వినియోగించడం ద్వారా పిల్లలు భాషను వివిధ ఉద్దేశాల కోసం వినియోగించడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది పిల్లలు సందర్భాన్ని బట్టి భాష ప్రావీణ్యం పొందడానికి / నేర్చుకోవడానికి వీలు కల్పిస్తుంది.

పరస్పర భావప్రసార నైపుణ్యాలు (Basic Interpersonal Communicative Skills - BICS) మరియు జ్ఞానాత్మకంగా విస్తృత జ్ఞానాత్మక భాషా సమర్థత (Cognitively Advanced Language Proficiency - CALP) ల గురించి అభ్యాసకులు (కమ్మిన్స్ మరియు స్వైన్, 1986) అవగాహన కలిగి ఉండాలి. వివిధ సందర్భాలలో వినియోగించే భాషానైపుణ్యాలను BICS పెంపొందిస్తుంది. తోటివారితో చర్చించేటప్పుడు వాడే భాషా, దాని ద్వారా వృద్ధిచెందే నైపుణ్యాలు BICS కు సంబంధించినవి. సందర్భోచితంగా తక్కువగా ఉండి మరియు సందర్భోచితంగా వివిధ సన్నివేశాలలో భాషాసమర్థతతో ముడిపడి ఉన్న సందర్భాలలో CALP వినియోగపడుతుంది. ఇది సాధారణంగా ప్రణాళిక లక్ష్యంగా నిర్వహించే పరిస్థితుల ద్వారానే సాధ్యమైతుంది.

### భాషాభ్యసనకు వ్యూహాలు

- ఆహ్లాదకర తరగతి గది వాతావరణాన్ని సృష్టించడం మరియు పిల్లలందరూ పాల్గొనేవిధంగా చూడడం.
- భాషాభ్యసనంతో పిల్లల దైనందిన జీవితం, సంస్కృతి, సమాజాన్ని అనుసంధానం చేయడం.
- జట్టుపని / బృంద పని, అభిప్రాయాలు పంచుకోవడం వంటి కార్యకలాపాలను రూపొందించి తరగతి గదిలో వినియోగించడం.
- చదువడం, ఇద్దరిద్దరు కలిసి జతగా చదువడానికి మరియు చదువగలిగే బృందాలను అభివృద్ధి చేయుటకు తరగతి గది గ్రంథాలయాలు ఏర్పాటుచేయడం.
- భాషకు చెందిన నాలుగు నైపుణ్యాలను బోధించడం కొరకు పాత్ర పోషణ (రోల్ ప్లే) కథలు చెప్పడం వంటి వ్యూహాలను ఉపయోగించడం.
- దైనందిన జీవితంలో సంభవించే సంఘటనలపై అర్థవంతంగా ప్రతిస్పందించడం.
- ప్రసారమాధ్యమాలు అందించే పత్రికలు, దిన పత్రికలు, ఐసిటి మొదలైనవి తరగతి గదిలో ఉపయోగించడం.

SCERT TELANGANA

**చర్చించి, ప్రతిస్పందించండి :**

- ఒక ఉపాధ్యాయుడు తన తరగతి గదిలో, పాఠశాలలో భాష సమృద్ధిగా ఉండే వాతావరణాన్ని ఎలా సృష్టించగలడు?
- పిల్లల్లో సందర్భోచితంగా BICS మరియు CALP ను ఉపాధ్యాయుడు ఎలా ప్రోత్సహించగలడు?

ఈ మాడ్యూల్‌లో అక్షరాస్యత ప్రారంభం నుంచి ప్రాథమికోన్నత దశ వరకు విభిన్న అంశాలను ఇందులో పొందుపరచారు. ఇందుకోసం విద్యార్థుల వయస్సు, పరస్పరం చర్చలు, వారి స్థాయి మరియు సందర్భాలను పొందుపరిచారు.

## ప్రారంభ సంవత్సరాల్లో భాష మరియు అక్షరాస్యత (1 మరియు 2 తరగతుల గురించి) :

పిల్లలు పాఠశాలకు వచ్చేసరికే కనీసం ఒక భాషలో మాట్లాడడం మీద మంచి నియంత్రణ కలిగి ఉంటారు. పిల్లలు తమ పరిసరాలను లిఖిత వ్యక్తీకరణకు ఉపయోగిస్తారు. అనగా... గోడలు, బురద, నేల, కాగితం, పుస్తకాలు మొదలైన వాటిపై బొగ్గు, చాక్‌పీస్ వంటి వాటితో రాసే ప్రయత్నం చేస్తారు. రాతలు ఆమోదయోగ్యం కానప్పటికీ ఇది ఒకరకమైన భావప్రసారమే! సమాచార ప్రసార రూపాలను ప్రయోగాలు చేసి నేర్చుకొంటారు. పిల్లల యొక్క ఈ అనుభవాలు, చదువడం మరియు రాయడం అనేవి పిల్లల్లో ఒకే సమయంలో అభివృద్ధి చెందుతాయి, మరియు ఒకదానికొకటి సంబంధం కలిగి ఉంటుందనే వాస్తవాన్ని ప్రతిబింబిస్తాయి. పిల్లలు ముందుగా ఎలా చదువాలో, తరువాత ఎలా రాయాలో నేర్చుకోలేరు. రాయటం అనేది కొంతమంది పిల్లలకు సులభమే! చదువడం కంటే ముందే మొదలుపెడతారు (క్లె,1991). వినడం, మాట్లాడటం, చదువడం మరియు రాయడం అనేవి ఏ విధంగాను విడివిడి (ఐసోలేటెడ్) ప్రక్రియలు కావని పిల్లల యొక్క రోజువారి పరిశీలనలు తెలియజేస్తున్నాయి. అక్షరాస్యత అభ్యసనపై జరిపిన పరిశోధనల్లో చదువడం, రాయడం, వినడం, వీక్షించడం మరియు ఆలోచించడం వంటి ప్రక్రియలను సమాంతరంగా నిర్వహించడంవల్ల పిల్లలు అక్షరాస్యులుగా అభివృద్ధి చెందడాన్ని స్పష్టంగా చూపుతుంది. (కూపర్, 2000). పాఠశాలల్లో, ఈ పరిశోధనలో కనుగొన్న పిల్లల విలువైన అనుభవాల ఆధారంగా అభ్యసన ప్రక్రియలు ఉండాలి. సందర్భం ఏదైనా చదువడం యొక్క లక్ష్యం అర్థం చేసుకోవడమే. ముద్రించిన పాఠ్యపుస్తకాలలోని విషయాలను అర్థం చేసుకోవడం అత్యవసరం. అక్షరాస్యతను కేవలం డీకోడింగ్‌గా మాత్రమే చూడలేం, పూర్తి అవగాహనతో (మేసన్ అండ్ సిన్హా, 1993) చదువడం, అర్థం చేసుకోవడం కూడా! అవసరమైన కనీస అక్షరాస్యత సామర్థ్యం సాహిత్య అధ్యయనానికి తోడ్పడుతుంది. ఇది అర్థవంతమైన విషయాలతో ఆనందంగా పరస్పర ప్రతిచర్యలు పొందేలా ఉండాలి. ఈ దృక్పథం భాష విషయాలైన వాక్య నిర్మాణం, నియమాలు, భావగ్రహణకు తోడ్పడే పదజాలం మరియు ధ్వనుల వంటి అన్ని అంశాలపైన దృష్టికేంద్రీకరిస్తుంది. కేవలం (సిన్హా, 2000) కాని ఉచ్చారణ మీద కాదు.

చదువడం, రాయడం రెండూ అర్థానికి సంబంధించిన చర్యలుగా చెప్పుకోవచ్చు. పిల్లలు తమ పూర్వ అనుభవాలను, మరియు ఇతర సందర్భోచిత అంశాలను చదువడానికి అర్థం చేసుకోవడానికి మరియు అర్థవంతంగా రాయడానికి ఉపయోగిస్తారు. ఈ అవగాహన సంప్రదాయ మార్గాలను మరియు విధానాలను దూరంగా పెట్టడానికి మరియు వారి తరగతి గదుల అవసరాలకు అనుగుణంగా సృజనాత్మకంగా వ్యవహరించే అవకాశాలను కల్పిస్తుంది.

## పిల్లల కొరకు సాహిత్యం :

పిల్లల అక్షరాస్యత నైపుణ్యాలను పెంచడానికి వారికి అందుబాటులో పుస్తకాలను ఉంచడం చాలా ముఖ్యం. బాల సాహిత్యాన్ని పిల్లలు చదవడానికి ఒక ప్రామాణికమైన మూలాధారంగా పరిగణిస్తారు. అక్షరాస్యత కోసం, భాషాభ్యసన ప్రారంభ సంవత్సరాల్లో బాల సాహిత్యం భాషాభ్యసనకు ముఖ్యమైన వనరుగా ఉపయోగపడుతుంది. యాదృచ్ఛిక ప్రతిస్పందనం ద్వారా పిల్లల భాషాభ్యసనానికి తోవచూపుతుంది. పిల్లలకు కథలు చదవడం ద్వారా సమీకృత రీతిలో భాషా నైపుణ్యాలను నేర్చుకునే ప్రక్రియ ప్రారంభమౌతుంది. ఉదాహరణకు అలాంటి సాహిత్యం నుండి పిల్లలు ఒక కథ లేదా కవిత చదవటానికి, వినడానికి, మాట్లాడడానికి, రాయడానికి ప్రేరేపిస్తుంది. పిల్లల వయస్సు, ఆసక్తి, భాష మరియు తగిన ఇతివృత్తాలు దృష్టిలో పెట్టుకొని, పిల్లల కొరకు సాహిత్యాన్ని ఎంపికచేయడం కొరకు కొన్ని ప్రమాణాలను అభివృద్ధి చేయడం ముఖ్యం.

బాల సాహిత్యం రూపాలు కొన్ని ఈ కింద ఉన్నాయి. ఈ జాబితాకు మరిన్ని జోడించాలని మీరు ఉపాధ్యాయులను అడగవచ్చు.పిల్లల కోసం కథలు/కవితలు/నాటక,పుస్తకాల ఉదాహరణలు ఇవ్వండి. పిల్లల కోసం ఐటీ ఆధారిత సామగ్రిని కూడా జతచేయవచ్చు.

- బొమ్మల పుస్తకాలు మరియు ప్రారంభ పఠనానికి చెందిన పుస్తకాలు చదువడం ప్రారంభించిన వారికోసం.
- అద్భుత కథలు
- జంతువుల కథలు
- జానపద కథలు, కవితలు మరియు పాటలు
- పురాణాలు మరియు ఇతిహాసాలు
- ప్రాచీన సాహిత్యం నుండి కథలు
- ప్రయాణం మరియు సాహస గాథలు
- చారిత్రక యొక్క కథానాయకుల కథలు.

ఈ కిందివి కథలకు ఉదాహరణలు మాత్రమే! ఉపాధ్యాయులు మరిన్ని సృష్టించవచ్చు, ప్రోత్సహించవచ్చు. వారి అవసరాలకు తగ్గట్టుగా ఈ కథలను మార్పులు చేర్పులు చేసుకోవచ్చు.

**మాదిరి-1**

| | | |
|---|---|---|
| పుస్తకం పేరు | – | ఎ క్రోస్ టేల్ (ఒక కాకి కథ) |
| రచయిత, చిత్రాలు | – | జుధజిత్ సేన్ గుప్తా |
| ముద్రణ | – | నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా |
| తరగతులు | – | 1 మరియు 2 |

**పరిచయం:** ఇదొక చిత్ర కథ. కథలో ప్రధాన పాత్రధారి కాకి. కాకి స్ట్రాస్ ను సేకరించి, వాటితో ఒక గూడు తయారు చేసి అందులో గుడ్లు పెట్టింది. అది తన పిల్లలను ఎగిరే దశవరకు సంరక్షిస్తుంది.



SCERT TELANGANA

## సాధ్యమైన కృత్యాలు :

### స్టెప్ 1 : ఒక కథను అల్లడం

- ఉపాధ్యాయులు పిల్లలకు కథ యొక్క కవర్ పేజీ చూపించాలి. పిల్లలను స్పందించమని వారి మనస్సుకు ఏది తోస్తే అది చెప్పమని పదాలు, పదబంధాలు, సంబంధిత అనుభవాలు మొదలైనవి చెప్పమని ప్రోత్సహించవచ్చు.
- పుస్తకంలో ఇచ్చిన చిత్రాల సాయంతో, పిల్లలతో ఒక కథను తయారు చేయించడం కొరకు ప్రయత్నించండి.
- ఇది చిత్ర కథ మరియు పిల్లలకు మొదటి సారిగా చిత్రాలను పరిచయం చేస్తారు కాబట్టి వారి వివిధ ఊహలను అంగీకరించాలి. అలాగే, వారి అంచనాల వెనుక కారణాలను వ్యక్తపరిచే అవకాశం ఇవ్వండి.
- పిల్లలను ముందుగా నిర్ణయించిన కథ వైపు నడిపించడానికి ఉపాధ్యాయులు ప్రయత్నించకపోవడం ముఖ్యం. అలా కాకుండ, వారు తమ ఊహాశక్తిని, జిజ్ఞాసను వ్యక్తపర్చడానికి, కథ తర్వాతి భాగాన్ని ఊహించుకోవడానికి పిల్లలను ప్రోత్సహించండి.
- అలాగే, కథలోని పాత్రలకు పేర్లు పెట్టడానికి పిల్లలను ప్రోత్సహించండి. కథ ముందుకు సాగుతున్న కొద్దీ పిల్లలకు సంబంధిత అనుభవాల గురించి మాట్లాడటానికి అవకాశం కల్పించడం, ప్రశ్నలకు ప్రతిస్పందించడం. ఉదా॥ మీ ఇళ్లవద్ద పెంపుడు జంతువులు ఉన్నాయా? వాటి సంరక్షణ ఎవరు చూస్తారు? ఎలా?
- చదువాల్సిన వలసిన పుస్తకాల జాబితా, బులెటిన్ బోర్డుపై రాయండి మరియు దానికి జోడిస్తూ ఉండాలి. పిల్లలు తీసి చదవడానికి వీలుగా ఈ పుస్తకాన్ని రీడింగ్ కార్నర్‌లో ఉంచండి.

### స్టెప్ 2 : స్టోరీ రైటింగ్ మరియు రీడింగ్ :

పిల్లలు కథను చెప్పేలా చూద్దాం. ఉపాధ్యాయురాలు దాని వివరాలను ఒక ఛార్టు మీద రాస్తుంది. తరువాత ఆమె దానిని విద్యార్థులకు చదివి వినిపిస్తుంది. చదివేటప్పుడు ప్రతి పదాన్ని వేలుతో చూపుతూ చదువుతుంది.

### స్టెప్ 3 : పరిశీలించడం :

వివిధ రకాల పక్షులను పరిశీలించడం ద్వారా పిల్లలు తమ అనుభవాల గురించి చెప్పడానికి అవకాశం కల్పించడం ఇది బహుభాషావాదం అనే భావనను వివిధ భాషల్లో పక్షుల పేర్ల ద్వారా తీసుకురాగలదు. కథతో వీటిని అనుసంధానం కూడా చేయవచ్చు. ఉదా: పక్షులు ఏం చేస్తున్నాయి? మీరు పక్షులను ఎక్కడ చూశారు? మీరు గూడును చూశారా?

### స్టెప్ 4 : చార్ట్ పరిశీలించుట :

పరిశీలనను విస్తరించి కళల ద్వారా అభ్యసనాన్ని (ఆర్ట్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్) ప్రవేశపెట్టవచ్చు. పిల్లలు ఒక స్క్రాప్ పుస్తకాన్ని నిర్వహించడం, చార్ట్ కాగితాలపై వివిధ పక్షుల చిత్రాలను గీయడం లేదా అతికించడం మరియు వాటి పేర్లను రాయడం వంటి వాటిని ప్రోత్సహించవచ్చు. ఇది తరగతిలో (ప్రింట్ రిచ్) శక్తివంతమైన ముద్రణ వాతావరణాన్ని సృష్టిస్తుంది.

ఈ ప్రారంభ కార్యకలాపాల తరువాత, దీనిని మరింత పొడిగించవచ్చు :

- పర్యావరణం గురించి మాట్లాడటం
- రంగులు, సంఖ్యలు, పరిమాణం మరియు పక్షుల ధ్వనుల గురించి మాట్లాడటం
- పక్షుల కొరకు నీరు మరియు ఆహారం పెట్టడం.

ఉపాధ్యాయుల, విద్యార్థుల భాషానైపుణ్యాలు, మాట్లాడే నైపుణ్యం, పిల్లలు భాగస్వామ్యం కావడం మరియు పాల్గొనడం, సమవయస్కులతో తమ అనుభవాలను పంచుకోవడం మొదలగు వాటిని ఉపాధ్యాయుడు మదింపుచేయవచ్చు.

### చిన్న పిల్లలు కథ చెప్పే విధానం :

భాషార్జనకు కథలు చెప్పడం ముఖ్యం. ఇది భాషతో నిమగ్నం కావడానికి మరియు భాషను ఉత్పత్తి చేయడానికి అభ్యాసకులను ప్రేరేపించడానికి అవకాశాన్నిస్తుంది. కథలు అన్ని వయస్సుల వ్యక్తుల యొక్క ఊహాశక్తిని, మరిముఖ్యంగా పిల్లల యొక్క ఊహలను స్వాధీనం చేసుకుంటాయి. ఒక కథను బిగ్గరగా చదివితే, నేర్చుకునే భాష యొక్క శబ్దాలతో అభ్యాసకులకు పరిచయం ఏర్పడుతుంది.

పిల్లల కథలు చాలావరకు పునరావృతమయ్యే పదబంధాలతో ఉంటాయి. ఉపాధ్యాయులు చిత్రాలు వాటికి సంబంధించిన చర్యలతో కూడి ఉండే కథను ఎంచుకోవాలి. ఉపాధ్యాయురాలు కథను చాలాసార్లు చదువడం లేదా చెప్పడంవల్ల పదే పదే వినే అవకాశాలను కల్పిస్తుంది. వివిధ రకాల పదజాలం, పదబంధాలు మొదలైన వాటిని పిల్లలకు పరిచయం చేస్తుంది, పరిపుష్టి కలిగిస్తుంది. పిల్లలు తిరిగి కథను ఎప్పుడైతే చెబుతారో, వారు కథ నుండి భాష యొక్క అర్థవంతమైన భాగాలను పునరావృతం చేస్తారు.

**లక్ష్యాలు :**

- ఒక అర్థవంతమైన సందర్భాల ద్వారా నేర్పాల్సిన భాషను ప్రవేశపెట్టడం.
- సామాజిక-వ్యక్తిగత లక్షణాలను అభివృద్ధి చేయడం.
- సానుభూతి, సహానుభూతి, సోదర భావన మొదలగు విలువలను పెంపొందించడం.
- కళ (ఆర్ట్), పాత్రపోషణ (రోల్‌ప్లే) మొదలైన వాటి ద్వారా విద్యార్థులు వారి భావాలను వ్యక్తపరచడానికి సహాయపడడం.
- అవగాహనతో (LSRW) నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం. క్లిష్టమైన మరియు విశ్లేషణాత్మక ఆలోచన.
- సృజనాత్మకత మరియు ఊహాశక్తిని పెంపొందించడం
- కథను తిరిగి చెప్పేటప్పుడు వారి సృజనాత్మకత, కథ పొడిగించడం, పాత్రలపట్ల ఇష్టం మరియు అయిష్టం, పదజాలం ఉపయోగం, కంఠధ్వని (వాయిస్ మాడ్యులేషన్), మొదలైనవి పరిశీలించడం ద్వారా అభ్యాసకులను మదింపు చేయడం.

SCERT TELANGANA

## దృష్టాంతం -2

### *కృత్యం-1 (ప్రారంభకులు) :*

ఉపాధ్యాయురాలు చాలా పునరుక్తి కలిగిన పదాలు, అభినయం చేయడానికి వీలున్న కథను ఎంపికచేయాలి. ఉపాధ్యాయురాలు కథను మళ్ళీ మళ్ళీ చదువాలి. కొంత సమయం తరువాత కథను చదువడం ఆపాలి. దీనివల్ల కథను పిల్లలు గుర్తుకుతెచ్చుకొనే అవకాశం లభిస్తుంది. ఇది ఒక అప్రయత్న ప్రతిస్పందనకు మరియు భాషను అర్థవంతంగా నేర్చుకోవడానికి దారితీస్తుంది.

### *కృత్యం-2 (ప్రాథమిక తరగతుల విద్యార్థులు) :*

అభ్యాసకులు ఒకరినొకరు కథను రూపొందించడంలో సహాయపడతారు. ఉపాధ్యాయురాలు లేదా నాయకుడు కథ యొక్క ప్రారంభాన్ని చెప్తాడు. ప్రతి విద్యార్థి వివిధ సందర్భాలు, సంఘటనలు, కొత్త పాత్రలు మొదలైన వాటిని జోడించడం ద్వారా కథను కొనసాగిస్తాడు. కథచెప్పేటప్పుడు విద్యార్థి రకరకాలుగా వ్యక్తీకరణచేయడం, రకరకాల గొంతులతో అనుకరించడం, కంఠధ్వనులలో హెచ్చుతగ్గులు, ఆశ్చర్యార్థకం, వింతలు, ధ్వనులు మొదలైనవాటిని జోడించవచ్చు. విద్యార్థులు ఇలా చెప్పేటప్పుడు వారి భాషలోనే పరభాషా పదాలను కలపడం (కోడ్ మిక్సింగ్) లేదా వారి భాషలో మాట్లాడుతూనే పరభాషా వాక్యాలను కలిపి మాట్లాడడం (కోడ్ స్విచ్చింగ్) చేయవచ్చు. కథను వ్యాఖ్యానం చేస్తున్నప్పుడు విద్యార్థుల వ్యాకరణం, ఉచ్చారణ సరిచేయడానికి ఉపాధ్యాయుడు ప్రయత్నం చేయకూడదు.

ఇలా చేయడంవల్ల, ఒత్తిడి లేని వాతావరణంలో అభ్యాసకులు భాష యొక్క ప్రయోజనాలు పొందుతారు. వీరు తమ ఊహాశక్తిని, సృజనాత్మకతను ఉపయోగించుకుని, కంఠధ్వనిలో హెచ్చు తగ్గులు (వాయిస్ మాడ్యులేషన్) ద్వారా నాటకీయమైన ప్రభావాలను జోడిస్తారు. ఆ తర్వాత నేర్పాల్సిన (Target) భాషలో అభ్యాసకులు సృష్టించిన కథను ఉపాధ్యాయుడు ప్రదర్శించాలి.

### *కృత్యం-3 (ప్రాథమికోన్నత స్థాయి విద్యార్థులు) :*

కథాచిత్రాల ఆధారంగా కథ రాయడం.

ఉపాధ్యాయురాలు విద్యార్థులకు ఒక కథకు చెందిన వరుస చిత్రాలను చూపించాలి. చిత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, చిత్రాల సారాంశాన్ని జట్లలో చర్చించి అభివృద్ధిచేయాలని పిల్లలకు చెప్పాలి. జట్లలో విద్యార్థులు చిత్రాల్లోని పాత్రలు మరియు పరిస్థితుల గురించి చర్చించుకోవచ్చు. ఇప్పుడు వారు తాము చర్చించిన చిత్రకథా సారాంశాన్ని దృష్టిలో ఉంచుకొని కథను జట్లలో రాస్తారు. ప్రతి జట్టులోని ఒక సభ్యుడు కథను వివరించాలి. కథను అవసరమైన సామగ్రి సహాయంతో నాటకీకరణ లేదా పాత్రపోషణకు ఒక్కొక్క జట్టు ప్రదర్శించవచ్చు. స్క్రిప్ట్, సంభాషణలు మొదలైన వాటిని రాయడంలో ఉపాధ్యాయురాలు విద్యార్థులకు మార్గదర్శనం చేయవచ్చు.

**చర్చించండి మరియు స్పందించండి :**

1. ఈ కృత్యాలు మరియు చర్చలు భాషాభ్యసనం, విలువలు బోధించడం, కళలను సౌందర్యాత్మక స్పృహను వృద్ధిపరచడానికి మరియు పర్యావరణ సంరక్షణకు ఏవిధంగా సహాయపడగలవు?
2. ఈ కృత్యాల నిర్వహణలో మనం సమాచార భావప్రసార సాంకేతికతలను (ICT) తగిన విధంగా ఎక్కడ ఉపయోగించవచ్చు?



SCERT TELANGANA

## దృష్టాంతం-3

### ప్రారంభ సంవత్సరములలో భాష నేర్పడం - నేర్చుకోవడం (1వ తరగతి)

**గాలిపటం**

కవితపేరు – గాలిపటం, కవి – ప్రయాగ్‌శుక్ల్

**పరిచయము :** గాలిపటం ఒక తమాషా కవిత. వాక్యాలలో లయ మరియు గాలిపటం ఎగురవేయుటలో కలిగే ఆనందం దాగిఉంది. ఈ కవితను ప్రయాగ్‌శుక్ల్ రచించాడు. ప్రయాగ్‌శుక్ల్ బాలల కొరకు కవితలు రాస్తాడు. ఈయన రాసిన మిగతా బాలసాహిత్య కవుల రచనలను కూడా చదువండి. చదివిన కవితల ఆధారంగా విద్యార్థులు తరగతిగదిలో చదువడం-రాయడం-నేర్చుకొనే అవకాశాల కొరకు వినియోగించండి.

**కృత్యాల ఎన్నిక కొరకు అవకాశాలు :**




**ప్రణాళిక**

ఒక కవితలో అల్లుకొన్న భావం మరియు లయతో ఒక రకమైన సమన్వయము ఉంటుందని మనకు తెలుసు. కవితలోని సంగీత/ధ్వనులు మరియు అర్థములలో రెండు స్థాయిలలో పాఠకులపై ప్రభావాన్ని చూపుతుంది. పిల్లలతో కలిసి కవితలు పాడుట, వినుట మరియు వాటి ధ్వనులు మరియు లయ యొక్క ఆనందం పొందడం కోసం మన ప్రయత్నం చేయాలి. దానితోపాటు కవిత యొక్క భావాన్ని అర్థం చేసుకునే క్రమంలో పిల్లలు (బాలలు) దాని ఆధారంగా తమ జీవిత ఘటనలను నెమరువేసుకోవాలి. గాలిపటం ఎగురవేసే పిల్లల అనుభవాల గురించి మాట్లాడండి.

**మొదటిరోజు**

- కవితను హావభావాలతో లయతో పాడండి.
- పిల్లలతో కలసి ఉత్సాహంగా మరియు పూర్తి హావభావాలతో కవితను పాడండి.
- కవితలోని ప్రాసపదాల (సర్, సర్, ఫర్, ఫర్) ధ్వనుల వైపు పిల్లల దృష్టిని మరల్చండి.
- పిల్లలు ఈ ధ్వనులను ఆకళింపు చేసుకొనుటకు సమయం ఇవ్వండి.

ధ్వనికి ప్రాముఖ్యత ఉండే ఈ రకమైన కవితలు మనసుకు ఆహ్లాదాన్నిస్తాయని మనకు తెలుసు. మీరు కోరుకొన్నట్లయితే మొదటిరోజు కార్యకలాపాలు ఇక్కడి వరకు పరిమితం చేసుకోవచ్చు.

**రెండవ రోజు**

రెండవరోజు కార్యాచరణ తయారు చేసే సమయంలో తగిన జాగ్రత్త అవసరం.

మీ కార్యాచరణ ప్రణాళికలో స్పష్టత అవసరమైన విషయాలు :

- మీరు పిల్లలకు చదువడం–రాయడం యొక్క అవకాశాలు కల్పిస్తున్నారు.
- మీరు పిల్లల మనసులోని భావాలను చెప్పడానికి మరియు రాయడానికి స్వేచ్ఛను కల్పిస్తున్నారు.
- చదువడం–రాయడం మరియు భావాలను వ్యక్తపరచడం వల్ల పిల్లలకు లభించే ఆనందాన్ని మీరు అనుభూతి చెందుతున్నారు.

ఈ విధంగా చేయడం వల్ల మీరు ఎక్కడోచోట వారిని అక్షరాస్యత కొరకు స్వయం సమృద్ధిగలవానిగా తయారు చేస్తున్నారు.

రెండవరోజు లయతోపాటు సరియైన విరామము మరియు గతితో కవిత పాడాలి.

- గాలిపటం ఎగరవేయడం మరియు ఒకరి గాలిపటాలను మరొకరు దారముతో కోయడం అనే ఆట ఆడుతారు, దాని గురించి మట్లాడండి.
- గాలిపటాల పందెములు మరియు వాటి గురించిన కథలు వినిపించండి మరియు విద్యార్థుల నుండి వినండి.
- విద్యార్థులతో కలిసి గాలిపటం ఎగురవేయుట మరియు గాలిపటాల యుద్ధాలకు సంబంధించి ఒక కథ నమూనా (Outline) తయారు చేయండి.

(రెండవరోజు ఇంతవరకు పరిమితం చేయవచ్చు. ఈ నిర్ణయం మీరే తీసుకోవచ్చు. అయితే నిర్ణయం తీసుకొనేటపుడు గుర్తుంచుకొనవలసిన అంశం ఏమిటంటే కార్యాచరణ ఒక దశ లేక స్థాయికి చేరుకోవాలి మరియు ఆ కవిత ద్వారా ఇంకా బాగా చేయాలనే ఉత్సాహం మరియు ఉత్సుకత చెక్కు చెదరకుండా ఉండాలి)

**మూడవరోజు**

మరల కవిత చదువండి మరియు ముందురోజు కార్యకలాపాలను పునఃశ్చరణ చేయండి.

- ఈ వాక్యాలను చదివిన తర్వాత గాలిలో తేలిన అనుభూతి కలుగుతుంది.
- పదాలను పునఃశ్చరణ చేయడంవల్ల మన అనుభూతి మరింత అందంగా ఉంటుంది.
- ఇందుకోసం కవితను సరియైన ఆరోహణ-అవరోహణ క్రమములో చదవండి.

గాలిలో సర్రున, ఫర్రున ఎగిరే వస్తువులు గురించి మాట్లాడండి. ఉదాహరణకు:

- విమానము గాలిని చీల్చుకుని ఆకాశంలో ఎగరడం - ఎలాంటి శబ్దాలు వస్తాయో పిల్లలను ఊహించి చెప్పమని చెప్పండి.
- శబ్దాల ఆధారంగా అంత్య ప్రాసకలిగిన పదాలతో ఒక క్రొత్త కవిత తయారవుతుంది. పక్షులు గాలిలో రివ్వున ఎగరడం, చెట్లనుండి గాలి వీచుట, సాయ్-సాయ్ అనే శబ్ధాలు మొదలగు ఇలాంటి శబ్దాలు ఊహించుట. ఇలాంటి కొన్ని ఉదాహరణలు మీరు కూడా రాయండి.

## పోరాటంలో మునిగిన గాలిపటం :

**ఈ వాక్యాల గురించి మాట్లాడండి.**

ఇపుడు రెండవ రోజు తయారు చేసిన నమూనా కథను పూరించండి. గాలిపటాలకు పేర్లు పెట్టండి మరియు బొమ్మలు తయారు చేయండి. మనం మైదాన ప్రాంతం నందు నిలబడి లేక ఇంటిపైకప్పు నుండి గాలిపటం ఎగురవేసేటపుడు గాలిపటం తెగి ఎక్కడెక్కడ పడగలదో, వాటి గురించి కూడా మాట్లాడండి. దోచుకున్న గాలిపటానికి 'బహుమతిలో వచ్చిన గాలిపటం', 'గెలుచుకొన్న గాలిపటం' మొదలగు పేర్లు ఇవ్వవచ్చా? అని పిల్లలను అడగండి. మీరు ఇష్టపడితే ఒకటి, రెండు రోజుల తర్వాత తిరిగి కవితను అడగవచ్చు. ఏదైన కొత్త కృత్యం చేయించేముందు కవితను తిరిగి చదువాలి. ఇపుడు పిల్లలతో కలిసి తరగతిలో గాలిపటం తయారు చేయవచ్చు. తరగతిలో గాలిపటం తయారు చేయడానికి సామానుల జాబితా తయారు చేయండి. మాంజా, దారము, పుల్ల, తోక, కాగితం మొ॥వి ఈ సూచికను తరగతి గోడపై అతికించాలి. ఈ కృత్యాన్ని తరగతి మొత్తం చేయడం సాధ్యంకాకపోవచ్చు. మీరు కొంత మంది పిల్లలకు అవకాశమివ్వండి. సూచికలో గాలిపటము తయారు చేసే పిల్లల పేర్లు రాయాలి. మిగతా పిల్లలకు చూసే అవకాశమివ్వండి. భవిష్యత్తులో వేరు-వేరు సమూహాల విద్యార్థులకు కృత్యాలలో పాల్గొనే అవకాశం ఇస్తూ ఉండాలి.

గాలిపటం తయారైన తర్వాత తయారుచేసిన సమూహానికే ఎగురవేసే ప్రాధాన్యత ఇవ్వాలి. పిల్లలు దానిపై రాయాలని అనుకొంటారు. వారు రాయడానికి కావలసిన సహకారాన్ని అందించాలి.

- ఒకవేళ పిల్లలు తమ-తమ గాలిపటాలు తయారు చేస్తున్నట్లయితే పిల్లలను తమ స్నేహితులు, బంధువులకు గాలిపటంపై లేఖ రాయమని చెప్పవచ్చు. (గాలిపటం తయారు చేయుటకు 'బర్ఖా' పుస్తక సంచిక యొక్క పుస్తకము 'గాలిపటం' యొక్క సహాయం తీసుకోవచ్చు.)
- పిల్లలందరూ ఏ.ఏ ఆటలు ఆడతారో దానికి సంబంధించిన సూచికను తయారు చేసి తరగతిలో అంటించవచ్చు.

ఈ కృత్యాన్ని విస్తృత పరచుటకు బర్ఖా పుస్తకసంచిక యొక్క 'పీపని' మరియు 'గాలిపటం'పై మాట్లాడవచ్చు. పీపనీ తయారు చేసే విధానము పిల్లల నుండి వినాలి. అవకాశముంటే పీపనీలు తయారు చేయించాలి. మనం తరగతిలో ఎంతో కొంత తయారు చేయుట నేర్చుకొన్నామనే భావన పిల్లల మనసులో చోటుచేసుకొనేలా ప్రయత్నించాలి. (సేకరణ: రాయుట యొక్క ఆరంభము ఒక లేఖనము, 2013, N.C.E.R.T. New Delhi)

## రీడింగ్ కార్నర్ :

తరగతి గదిలో పఠన స్థలాన్ని (రీడింగ్ కార్నర్)లు ఏర్పాటు చేయడంవల్ల భాషను గ్రహించే / అభ్యసన వాతావరణం వృద్ధి చెందుతుంది. పఠనస్థలం (రీడింగ్ కార్నర్)లో వివిధ రకాల పుస్తకాలను ఉంచాలి. వీటిని పిల్లలకు అందుబాటులో ఉంచాలి. పిల్లలకు స్వతంత్రంగా, వారి ఆసక్తికి అనుగుణంగా పుస్తకాలను ఎంచుకుని, చదివె అవకాశాలు కల్పించాలి. పఠనస్థలంలో (రీడింగ్ కార్నర్) విద్యార్థులు వినడం, మాట్లాడటం, చదువడం మరియు రాయడం వంటి కృత్యాలను జతలుగాగాని జట్లలోగాని చేయడానికి ఫలవంతంగా పొడిగించవచ్చు. పఠనస్థలం (రీడింగ్ కార్నర్) గురించి వివరాలను NCERT-అభివృద్ధి చేసిన బ్రోచర్ నుంచి పొందవచ్చు. (www. ncert. nic.in)

## ముద్రిత సంపన్న వాతావరణం :

అక్షరాస్యత మరియు భాషాభ్యసనంలో ముద్రిత సంపన్న వాతావరణం అంతర్గత భాగం. ఇది పిల్లల కోసం సందర్భోచిత సామగ్రిని కలిగి ఉంటుంది. వీటిని పిల్లలు మరియు ఉపాధ్యాయులు కలిసి ఎంచుకోవచ్చు. చిత్రాలు, గేయాలు, కథలు మొదలైనవి, వీటిని ఎప్పటికప్పుడు మార్చుకోవచ్చు.

**దిగువ కొన్ని సూచనలు ఉన్నాయి అవి :**

- చిత్రాలను పరిశీలించడానికి పిల్లలకు తగినంత సమయం ఇవ్వండి.
- చిత్రాలు/పోస్టర్లు పిల్లలకు వస్తువులు, వ్యక్తులు మరియు సంఘటనల గురించి మాట్లాడటానికి అవకాశాన్ని ఇస్తాయి.
- తరగతిలో పిల్లల సృజనాత్మకతకు, ఊహాప్రపంచానికి అవకాశాలు ఇవ్వాలి. వారు స్వంతంగా కవితలు, కథలు మరియు సంభాషణలు సృష్టించడాన్ని ప్రోత్సహించండి.
- పిల్లలు తాముగా వ్యక్తీకరించడానికి మరియు చిత్రాల ఆధారంగా రాయడాన్ని ప్రోత్సహించండి.

ఈ రచనలో కేవలం గీసిన గీతలు, అక్షర క్రమం లేదా సంప్రదాయ రచనను ఆవిష్కరించడం వంటివి ఉండవచ్చు.

2017 లో అభ్యసన ఫలితాల ఆధారంగా, III, V, VIII తరగతుల విద్యార్థులకు నిర్వహించిన జాతీయ స్థాయి సాధన సర్వే పరీక్షలో సరైన రీతిలో స్పందించిన వారి శాతం కింది విధంగా ఉంది.

3వతరగతి 68%

5వ తరగతి 58%

8వ తరగతి: 57%

మీ రాష్ట్రంలోని పిల్లల సాధనాస్థాయి సగటు మీకు తెలుసా? మీ జిల్లాలోని పిల్లల సాధనాస్థాయి సగటు తెలుసా? వివరాలు http://wwwలో లభిస్తాయి. ncert.nic.in/programmes/NAS/SRC.html. మన పిల్లల్లో అభ్యసన ఫలితాలను ఏవిధంగా మెరుగుపరచాలో మనం ప్రతిస్పందించాల్సి ఉంటుంది.



SCERT TELANGANA

## భాషాభ్యసన లక్ష్యాలు మరియు అభ్యసన ఫలితాలు :

తమ తరగతి గది ప్రక్రియలను సమర్థవంతంగా ప్రణాళిక చేయడం కొరకు వారు బోధిస్తున్న స్థాయి లేదా తరగతి యొక్క భాషా బోధన మరియు అభ్యసన ఫలితాల లక్ష్యాలను ఉపాధ్యాయులు అర్థం చేసుకోవాలి. ఇది అభ్యాసకులను అర్థం చేసుకోవడానికి, నేపథ్యం తెలుసుకోవడానికి, భాషాసామర్థ్యాలను అంతరాలను తెలుసుకోవడం, అవసరమగు పరీక్ష, ప్రశ్నలు రూపొందించుకోవడానికి, ఒక భాషాపాఠ్యాంశాన్ని బోధించడానికి ప్రణాళిక తయారుచేసుకోవడానికి తోడ్పడుతుంది. తరగతి గది బోధనలకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలి. అన్ని రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలకు అభ్యసన ఫలితాల అమలు తప్పనిసరి. భాషా బోధనాలక్ష్యాలు, సామర్థ్యాలు, నైపుణ్యాలకు అనుగుణంగా అభ్యసనాఫలితాలను రూపొందించారు.

విద్యాప్రణాళిక, పాఠ్యప్రణాళికల్లో పొందుపరిచిన భాషాబోధన లక్ష్యాలను చూడవచ్చు. భాషాబోధన లక్ష్యాలు సామర్థ్యాధారిత అభ్యసనంగా మారడానికి అభ్యసన ఫలితాలు తోడ్పడతాయి. ఇందుకోసం website www.NCERT.nic.in చూడవచ్చు.

జాతీయ విద్యాప్రణాళికా చట్రం (నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్) రూపొందించిన పాఠ్యప్రణాళిక (సిలబస్) లక్ష్యాలను మరియు నైపుణ్యాలను మీరు పరిశీలించవచ్చు. తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించడానికి 6వ తరగతి ఆంగ్ల పుస్తకంలోని ఒక పాఠ్యాంశాన్ని పరిశీలిద్దాం.

6వ తరగతి (ఆంగ్ల పాఠ్యపుస్తకంలోని నుంచి మొదటి పాఠం) ఇది - పాట్రిక్ ఇంటిపని ఎవరు చేశారు? (హూ డిడ్ పాట్రిక్ హోంవర్క్)

| | |
|---|---|
| **1. పఠన పూర్వ కృత్యం**<br>(Pre Reading) | • పిల్లలు ఇంటిపని (హెూంవర్క్) చేయడం గురించి ఇష్టాయిష్టాలను జట్లలోనూ, పూర్తి తరగతిలో చర్చించడం.<br>• టీచర్ ఒక ఆడియో టెక్స్ ని ముందస్తుగా ప్లే చేయవచ్చు లేదా టెక్స్ట్ బుక్ యొక్క QR కోడ్, NROER లేదా ఏదైనా ఇతర సోర్స్ నుంచి హెూంవర్క్ మీద క్లిప్ ప్లే చేయాలి. |
| **2. చదివేటప్పుడు:**<br>(While Reading) | • ఉపాధ్యాయుడి ఆదర్శ పఠనం.<br>• పిల్లలను జతలుగా, గ్రూపులుగా చేయడం. ఒకరితర్వాత ఒకరు పాఠాన్ని చదువడం, పిల్లలు అవగాహనతో పాఠాన్ని చదివేలా ఉపాధ్యాయుడు సహకరించడం, పిల్లలు పదాల ఉచ్చారణ, పదాల అర్థాల గురించి అడిగితే, ఉపాధ్యాయుడు మద్దతు ఇవ్వడం. తరువాత, నిఘంటువును ఉపయోగించడం ద్వారా లేదా సందర్భాన్ని బట్టి అర్థాన్ని గ్రహించడాన్ని ప్రోత్సహించడం.<br>• పాఠ్యాంశ విషయాన్ని విద్యార్థులు అర్థం చేసుకున్నారా లేదా అని తెలుసుకోవడం కొరకు ప్రతి భాగం తరువాత ప్రశ్నలు అడగవచ్చు. |

SCERT TELANGANA

| | |
|---|---|
| **3. పఠనానంతరం, పఠనావగాహన** (Post Reading - Reading Comprehension) | • జట్లలో లేదా జంటల్లో, పిల్లలు పాఠ్యపుస్తకాల నుంచి పఠనానంతర ప్రశ్నలకు దిశానిర్దేశం చేస్తారు. టీచర్ ప్రశ్నలు అడిగితే మొదట దీనిని జట్లలో మౌఖికంగా చర్చించాలి. తరువాత పిల్లల్ని వ్యక్తిగతంగా రాయమని కోరవచ్చు.<br>• టీచర్ కూడా పాఠ్యపుస్తక ప్రశ్నలేకాకుండా మరికొన్ని ప్రశ్నలను ఇవ్వవచ్చు. |
| **3(ఎ) భాషాంశాలు- పదజాలం :** (Working with Langauge Vocabulary) | • ఇది పదజాలం / వ్యాకరణానికి సంబంధించిన కృత్యాలు పాఠంలోని భాషా అంశాల ఆధారంగా చదువాలి.<br>• ఖాళీలను పూరించడానికి పదాలను కనుగొనాలని పిల్లలను కోరాలి. దీనివల్ల వారు పాఠాన్ని మళ్ళీ మళ్ళీ చదువుతారు. |
| **3(బి)వినడం మరియు మాట్లాడటం** (Listening & Speaking) | • టీచర్, NROER / ఈ-పాఠశాల నుంచి కథను వినమనడం మరియు కొన్ని ప్రశ్నలకు జవాబులు చెప్పమనడం లేదా దిగువ పేర్కొన్నవాటిలో ఏదైనా చేయాలని కోరవచ్చు.<br>• కథను క్లుప్తంగా లేదా దాని సారాంశాన్ని తిరిగి చెప్పమనడం.<br>• పిల్లలు ఏదైనా ఇతర భాష / మాతృభాషల్లో కథను చెప్పమనడం. |
| **3(సి) మాట్లాడటం :** | • ముగ్గురు లేదా నలుగురు పిల్లలు జట్లలో ఉండి మేధోమథనం చేయడం ద్వారా ఎలా మాట్లాడాలో చర్చించడం, ఆలోచలను సమకూర్చుకోవడం.<br>• తరువాత వారు తమ ఇంటిపని చేయడం గురించి మాట్లాడుతారు. |
| **3(డి) రాయడం :** | • పిల్లలు ఇంటిపని గురించిన తమ అభిప్రాయాలను రాస్తారు.<br>• పిల్లలు తమ భావాలను ఎలా క్రోడీకరించుకోవాలో, ఎలా రాయలో చెప్పాలి. మొదట రాస్తారు. రాసిన దాని గురించి చర్చించి సరిచేసుకొంటారు. దీనికి తుది రూపాన్నిస్తారు. దీన్ని జట్టుపనిగా చేసిన తరువాత ఇంటి పనిగా వ్యక్తిగతం చేస్తారు. |

**ముఖ్య విషయనిపుణులు (కె.ఆర్.పి) కొరకు కృత్యం :**

ఏదైనా ఒక తరగతి యొక్క అభ్యసన ఫలితాలను చూడండి. దిగువ పేర్కొన్నవాటిని మీ భాగస్వామి / సమవయస్కులతో చర్చించండి.

- అభ్యసన ఫలితాన్ని సాధించడం కొరకు అవసరమైన బోధనాభ్యసన ప్రక్రియలకోసం ఉదాహరణలు ఇవ్వండి.

SCERT TELANGANA

- మీ తరగతి గదిలో మీరు ఉపయోగిస్తున్న పాఠ్యపుస్తకంలోని చదువడం లేదా ఏదైనా ఇతర సామర్థ్యానికి సంబంధించిన ఒక కృత్యం గురించి చర్చించండి.
- ఇంటిపని మరియు పాఠశాలలోని ఇతర అదనపు పనుల పేరిట పిల్లలపై భారం మోపుతున్నారని మీరు భావిస్తున్నారా? భాషాభ్యసనం ఆనందంగా మారడానికి మీరు ఏమి చేస్తారు?
- ఏదైన ఒక పాఠ్యాంశాన్ని ఎంచుకొని, పఠనపూర్వకృత్యం, చదివేటప్పుడు, పఠనానంతరం, పదజాలం వ్యాకరణం, రాయడం మరియు లింగవివక్ష, సమ్మిళిత విద్య, పర్యావరణంపై సున్నితత్వం వంటి అంశాలు చోటుచేసుకొనేలా ప్రణాళిక తయారుచేయండి.

**నైపుణ్యాం పెంచే నిర్దిష్టమైన కృత్యాలు :** వినడం, మాట్లాడటం, చదువడం, రాయడం, పదజాలం మరియు వ్యాకరణం వంటి ఇతర భాషా అంశాలను తరగతి గదిలో ఎలా చేపట్టాలో ఇప్పుడు చూద్దాం.

**వినడం, మాట్లాడటం:**

**"పాట్రిక్ హోంవర్క్ ఎవరు చేశారు?"** అనే పాఠం ఆధారంగా వినడం, మాట్లాడటం.

(హనీసకెల్, 6 వ తరగతి ఇంగ్లిష్ పాఠ్యపుస్తకం)

| బోధనా ప్రక్రియలు | అభ్యసన ఫలితాలు |
|---|---|
| **పిల్లలు**<br>• విని అవగాహన పెంపొందించుకోవడం కొరకు ఇంగ్లిష్ న్యూస్ (టివి, రేడియో) ను వినండి.<br>• ఆంగ్ల సినిమాలు చూడడం, సీరియల్స్ చూడడం, దృశ్య, శ్రవణ సామగ్రి, టాకింగ్ బుక్స్, అర్థంచేసుకొని ప్రతిస్పందించడం.<br>• వ్యక్తిగత ప్రసంగాలలో పాల్గొనడం, ఇతర వ్యక్తులను పరిచయం చేయడం. రోల్ ప్లేలో పాల్గొనడం/ ప్రసంగం చేయడం, గొప్ప ప్రసంగాల ఆధారంగా తిరిగి ప్రసంగించడం. | **పిల్లలు**<br>• ఆంగ్లంలో రోల్ ప్లే, బృంద చర్చ మరియు వాదనలు మొదలైన కార్యక్రమాల్లో పాల్గొనడం.<br>• కవితలు, పాటలు, జోకులు, పొడుపుకథలు చెప్పడం, తికమక ఉచ్చారణ పదాలు (ఉదా॥ పచ్చ లారి ఎర్ర లారి) మొదలైన వాటిని అనడం.<br>• మౌఖిక సందేశాలకు ప్రతిస్పందించడం, ఇంగ్లిష్‌లో టెలిఫోనిక్ కమ్యూనికేషన్ మరియు వాటిని ఇంగ్లిష్ లేదా ఇంటి భాషలో వ్యక్తపరచగలగడం.<br>• తరగతి గది, పాఠశాల, అసెంబ్లీ, రైల్వే స్టేషన్ మరియు ఇతర పబ్లిక్ ప్రదేశాల్లోని ప్రకటనలు మరియు ఆదేశాలకు ప్రతిస్పందించడం. |

## శ్రవణ కృత్యం

***జట్టు ఉక్తలేఖనం (గ్రూపు డిక్టేషన్)***

పిల్లలను మూడు లేదా నాలుగు గ్రూపులుగా విభజించాలి. ఉపాధ్యాయుడు పాఠం యొక్క ఒక భాగాన్ని 'పాట్రిక్ హోంవర్క్ ఎవరు చేశారు?' అని అడుగుతుంది. జాగ్రత్తగా వినడం కొరకు ఆదేశాలను స్పష్టంగా ఇస్తుంది. ఆ తరువాత, ఆమె చదివిన విషయాలను గుర్తు చేసుకొని, వాటిని నోట్ చేసుకోవాలని చెపుతుంది. ఆమె వాటిని గుర్తు చేసుకోవడానికి మరియు రాయడానికి ఐదు నిమిషాలు ఇస్తుంది. ఒకసారి పిల్లలు ఆ పని చేశాక, మళ్ళీ పాఠం వినాలని వాళ్ళను అడుగుతుంది. పిల్లలు రాసినవి చదివిన అంశానికి దగ్గరగా ఉండవచ్చు.



SCERT TELANGANA

పాట్రిక్ ఎప్పుడూ హోంవర్క్ చేయలేదు, "మరీ బోర్" అన్నాడు. అతను హాకీ మరియు బాస్కెట్ బాల్ మరియు నింటెడో బదులుగా ఆడాడు. "పాట్రిక్! నీవు హోంవర్క్ చేశావా? ఏ విషయం నేర్చుకోవాలి? ఎందుకు అజ్ఞానిగా ఉంటావు? ఇది నిజం. మరి నేనేం చేయాలి? అతడు ఇంటిపని అంటే అసహ్యించుకుంటాడు.

ఉక్తలేఖనాన్ని (డిక్టేషన్ యాక్టివిటీని) ఉదాహరణగా ఇచ్చారు. కానీ ఉక్తలేఖనాన్ని (డిక్టేషన్) విద్యార్థుల వయస్సు మరియు ఆసక్తిని బట్టి వివిధ రకాలుగా చేయవచ్చు.

### మాట్లాడడం

***నాటిక (రోల్‌ప్లే)***

తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల దృష్టితో ఇంటిపనిని గురించి ఆలోచించే అవకాశం టీచర్ కల్పిస్తుంది. టీచర్, ముగ్గురు విద్యార్థులతో కూడిన గ్రూపులను ఏర్పరుస్తుంది. ఫోటోకాపీలను గ్రూపులుగా ఇచ్చి ప్రదర్శింపజేస్తుంది.

### పాత్రలు

**పేరెంట్-1 :** ఇంటి పని అవసరమని భావించి, పిల్లలు ప్రతిరోజు తప్పనిసరిగా హోంవర్క్ చేయాలి.

**పేరెంట్-2 :** హోంవర్క్ అవసరమే కానీ మరీ ఎక్కువ కాదు, పిల్లలు ఆడుకోవడానికి కొంత సమయం ఉండాలి.

**టీచర్ :** ఇంటిపని రాయడంవల్ల విద్యార్థులు విషయాన్ని అర్థంచేసుకొంటారు, గుర్తుచేసుకొంటారు, మరియు బలోపేతం అవుతుంది.

***KRPs కోసం కృత్యాలు***

- ఉపాధ్యాయుడు ఉక్తలేఖనంగా పేరాను వినిపించడం, పిల్లలు దాన్ని విని, ఆ తర్వాత విన్నదాన్ని బట్టి రాయడానికి ప్రయత్నించడం వంటి కృత్యాలు వినేసామర్థ్యాన్ని పెంపొందించడానికి ఏవిధంగా సహాయపడతాయి?
- ఏదైనా పని లేదా కృత్యాలలో పిల్లలు జట్లలో చర్చించడాన్ని అయ్యేలా ప్రోత్సహించడం ఎందుకు ముఖ్యమైనది?

***పఠనం (చదువడం) :***

చదువడం అనేది ఒక ప్రతిచర్యలతో కూడిన ప్రక్రియ. ఇది పాఠకునికి మరియు విషయం మధ్య సాగుతుంది. దీని ఫలితంగా అవగాహన ఉంటుంది, అంటే విషయం అర్థం చేసుకోవడం జరుగుతుంది. విషయాన్ని సూచించే అక్షరాలు, పదాలు, వాక్యాలు మరియు పేరాలు అర్థాన్ని ఇస్తాయి. చదువడం కేవలం డీకోడింగ్ చేయడమే కాదు, అర్థాన్ని సృష్టించే ప్రయత్నం. ఆ అర్థమేమిటో తెలుసుకోవడానికి పాఠకుడు జ్ఞానాన్ని, నైపుణ్యాలను, వ్యూహాలను ఉపయోగిస్తాడు. అందువల్ల చదువడం అనేది ఒక పరస్పర మరియు నిర్మాణాత్మక ప్రక్రియ అని మనం చెప్పవచ్చు. పాఠకులకు, పాఠానికి మధ్య పరస్పర సంబంధం, వారు పొందిన విజ్ఞానం, అనుభవాల ప్రకారం వాటి అర్థాన్ని నిర్మించేందుకు పాఠకులు ప్రయత్నిస్తారు. వాటి ద్వారా వారు ఎదుగుతారు, పరిసరాలతో ప్రతిచర్యలు కలిగి ఉంటారు. అందువల్ల ప్రతి విద్యార్థి కూడా ఒక నిర్దిష్ట విషయంతో ప్రతిచర్య జరుపుతూ ఉంటాడు. ప్రతి విద్యార్థి కూడా అతడి/ఆమె పూర్వ జ్ఞానానికి అనుగుణంగా అర్థాలను ఊహిస్తారు / కనుగొంటారు.

| బోధనాప్రక్రియలు | అభ్యసన ఫలితాలు |
| --- | --- |
| • విద్యార్థులు వ్యక్తిగతంగా ఇతరులతో కూడి జతలుగా లేదా జట్లలో కింది అంశాలను చదువడాన్ని అవకాశాలన్నింటిని ప్రోత్సహించాలి.<br>• రకరకాల పుస్తకాలు. ఉదాహరణకు గద్యం, పద్యం, అవగాహన కొరకు, అభినందించుట కొరకు నాటకాలు చదువడం, జవాబులు రాయుట.<br>• చదివిన దానిపై ప్రశ్నిస్తారు.<br>• చదివిన / చర్చించిన ఆలోచనలపై విమర్శనాత్మకంగా ఆలోచిస్తారు. | • ఆంగ్లంలో రకరకాల విషయాలను చదవగలగడం, వాటిలో ముఖ్యమైన ఇతివృత్తం, పాత్రలను గుర్తించడం, భావాలు, సంఘటనలను వరుసక్రమంలో చెప్పగలగడం, వీటిని తమ వ్యక్తిగత అనుభవాలతో పోల్చడం.<br>• నోటీస్‌బోర్డ్, వార్తా పత్రిక, అంతర్జాలం, పట్టికలు చార్టులు, బొమ్మలు, పటాల ద్వార సమాచారాన్ని గ్రహించడం.<br>• తెలిసిన మరియు తెలియనటువంటి విషయం మీద ప్రశ్నలు మరియు జవాబులు రాయడం, మౌఖికంగా చెప్పడం. |

**చదువుతున్నప్పుడే మదింపుచేయడం :**

వివిధ రకాల ప్రశ్నలు అడుగడం ద్వార విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని మదింపు చేయవచ్చు. అవి తప్పు / ఒప్పు, జతపరచడం, బహుళ ఐచ్ఛిక ప్రశ్నలు, ఖాళీలను పూరించడం, పూర్తిచేయడం, పట్టికలు పూరించడం, లఘు సమాధానాలు మొదలగునవి. సమాచారం గుర్తించడం, ముఖ్య ఆలోచనలు చెప్పడం, విషయాన్ని వివరించడం, ఊహించి బొమ్మలు వేయడం వంటి వాటి ద్వారా కూడా మదింపు చేయవచ్చు.

ఉత్తమ పరీక్షాంశాలు మరియు ప్రశ్నలు తయారుచేయడం ఒక కళ. ఇలాంటి ప్రశ్నల కోసం తగినంత సమయాన్ని కేటాయించాలి.

***KRPs* కొరకు కృత్యం**

అవగాహనతో చదువడాన్ని విద్యార్థులు ఎందుకు కష్టంగా భావిస్తారు? కారణాలను వివరించండి. తగిన వ్యూహాలను సూచించండి.

***లేఖనం (రాయడం)***

రాయడం మన భావాలను వ్యక్తీకరించడానికి మరియు ఆలోచనలను పాఠకులకు తెలియజేయడానికి రాయడం తోడ్పడుతుంది. రాయడం అనేది కాగితం మీద ఏదో రాయడం ప్రారంభించి ముగించడం కాదు. ఇది ఒక ప్రక్రియ. దీంట్లో ప్రణాళిక, డ్రాఫ్టింగ్, సవరణ, ఎడిటింగ్ మరియు మళ్ళీ రాయడం వంటివి ఇమిడి ఉన్న ప్రక్రియ. విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచాలంటే రచనా విధానాన్ని అర్థం చేసుకోవాలి. ఆలోచనల వ్యక్తీకరణ, పాఠకుడికి ఒక సందేశాన్ని తెలియజేయటం రచన ఉద్దేశ్యం. లిఖిత భాష మౌఖిక భాషకు భిన్నమైనది, అందువల్ల రచయిత చక్కగా చేతిరాత, సరైన అక్షరక్రమం మరియు విరామచిహ్నాలు, తగిన వ్యాకరణం మరియు పదజాలాన్ని జాగ్రత్తగా ఎంచుకోవడం వంటి కొన్ని లాంఛనప్రాయమైన అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి.

| బోధనా ప్రక్రియలు | అభ్యసన ఫలితాలు |
|---|---|
| అభ్యాసకులకు జతలు/సమూహాలు/వ్యక్తిగతంగా అవకాశాలు ఇవ్వాలి. ఇందుకోసం కింది విధంగా ప్రోత్సహించవచ్చు.<br>• వివిధ రకాల రచనా సంధర్భాలు అనగా సందేశాలు, నోటీసులు, ఉత్తరాలు, నివేదిక, ఆత్మ కథ, డైరీ రాయడం, యాత్రారచనలు గురించి అర్థం చేసుకోవడం.<br>• ఆంగ్లం/బ్రెయిలీలో సరైన విరామచిహ్నాలు, సరైన ప్రారంభం, మధ్యభాగం మరియు ముగింపు మీద దృష్టి పెట్టి డ్రాఫ్ట్, సరిచూసుకోవడం, మరియు తిరిగి రాయడం.<br>• పుస్తక సమీక్ష రాయడం. | అభ్యాసకులు<br>• శబ్ద,ముద్రణ మరియు దృశ్య ఆధారాలను ఉపయోగించి ఒక చిన్న పేరాను రాయగలగడం.<br>• సరైన ప్రారంభం మరియు ముగింపు మీద దృష్టి పెట్టి ఆంగ్లం/బ్రెయిలీలో రాయడం.<br>• పాఠకులను దృష్టిలో ఉంచుకొని సందేశాలు, ఆహ్వానాలు, చిన్నపేరాలు ఉత్తరాలు రాయడం.<br>• పుస్తక సమీక్ష రాయడం. |

**ఇప్పుడు మనం తరగతి గదిలో ఒక కృత్యాన్ని ఏవిధంగా నిర్వహించాలో చూద్దాం :**

| | |
|---|---|
| రాయుటకు ముందు మేథోమధనం, | • ఈ దశలో చర్చల ద్వారా లేక దృశ్యరూపాల ద్వారా ఆలోచనలను రేకెత్తించడం జరుగుతుంది. ఇది రచన యొక్క ఉద్దేశ్యాన్ని కూడా ఆలోచింపచేస్తుంది. ఉదా : ఆహ్వానలేఖకు ఒక స్నేహితుడికి రాసే లేఖకు వ్యత్యాసం ఉంటుంది. |
| రాయడం | • ఈ దశలో సమాచార సేకరణ, సరైన భాషను ఎంచుకోవడం మరియు రాసేప్రక్రియను కల్గి ఉంటుంది. ఈ దశలో తన రచనను సమీక్షించుకోవడం ఒక భాగంగా ఉంటుంది. ఎందుకంటే రచయిత మధ్యలో రాయడం ఆపి తన రచనను పున:పరిశీలన చేసుకుంటాడు. తరువాత దానిని ముగిస్తాడు. |
| పునశ్చరణ మరియు సమీక్ష | ఈ ప్రక్రియ తిరిగి చదువడం, సమీక్షలకు దోహదపడుతుంది :<br>• నేను వాక్యాలను తిరిగి రాయవలసిన అవసరం ఉందా?<br>• నేను ఏ భాగాన్నైనా వదిలిపెట్టానా?<br>• ఏదైనా విషయం పునరావృతమైనదా?<br>• కొత్త ఉదాహరణల ద్వారా మరియు మంచి పదజాలం ఉపయోగించి ఇంకా చక్కగా రాయగలనా? |
| ఎడిటింగ్ | • ఇక్కడ రచయిత తాను రాసిన రచనను సరిచూసుకుంటాడు. విరామచిహ్నాలు వ్యాకరణం, అక్షర దోషాలు మొదలైనవి. ఈ దశలో చివరగా సరిచూసుకోవడం జరుగుతుంది. |
| తిరిగి రాయడం | • చివరికి రాసే అంశానికి తుది రూపమివ్వడం. |

- సంగీత పాఠాల కోసం అదనపు తరగతులు నిర్వహించమని కోరుతు ప్రిన్సిపల్‌కు లేఖ రాయడం.
- దీని ద్వారా రాయడంలోని పదజాలం, ఆలోచనలు వ్యక్తపరచడం, వ్యాకరణం, విరామ చిహ్నాలను మదింపు చేయవచ్చు.
- మదింపుకోసం పాఠ్యపుస్తకేతర ప్రశ్నలు తయారుచేయడం అవసరం.
- సృజనాత్మకంగా మరియు బహుళ సమాధానాలు వచ్చే ప్రశ్నలు ద్వారా విద్యార్థులు సందర్భోచితంగా రాస్తారు. సోదాహరణంగా సందర్భోచితంగా రాసేలా అభివృద్ధి చెందుతారు.

***KRPs* కొరకు కృత్యం :** లింగ సున్నితత్వం/పర్యావరణ సున్నితత్వం/శాస్త్రీయ దృక్పథం సమ్మిళితం చేసే ఇతివృత్తంతో అనుసంధానం చేయడంపై దృష్టి సారించే ఒక కృత్యం అభివృద్ధి చేయండి. ఆడపిల్లలకు చదువు అవసరం అనే అంశంపై ఒక పేరా రాయండి.

**వైవిధ్యభరిత / సృజనాత్మక ప్రశ్నలు** వైవిధ్యభరిత ప్రశ్నలు పిల్లలు విభిన్న కోణాల్లో ఆలోచించడానికి, ప్రత్యామ్నాయ సమాధానాలు లేదా సందర్భాలను సృష్టించడానికి తోడ్పడుతాయి. వైవిధ్యభరిత ప్రశ్న అనేది నిర్దిష్ట సమాధానం లేని ప్రశ్న, ఇది ఒక నిర్దిష్ట అంశం గురించి ప్రధానంగా ఆలోచించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇటువంటి ప్రశ్నలు ప్రత్యేక అవసరాలు, జెండర్ మరియు మొదలగు సాధారణ సమస్యలను కూడా పరిష్కరిస్తాయి. పాఠ్యపుస్తకాల్లో ఆలోచింపచేసే ప్రశ్నలు, విస్తృతమైన పఠన గ్రంథాలు / ఉపవాచకాలలోని ప్రశ్నలు పిల్లల్లో ఆలోచనా ధోరణి అభివృద్ధిపరచడానికి దోహదపడుతుంది.

వైవిధ్యభరిత ప్రశ్నలను రూపొందించేటప్పుడు అభ్యసన ఫలితాల డాక్యుమెంట్ నుంచి ప్రత్యేక అవసరాలు (CWSN) కలిగిన పిల్లల అవసరాలను తీర్చడం కొరకు దిగువ పేర్కొన్న తప్పసరిగా ఆచరించే వాటి గురించి ఉండే శీర్షికలను (రూబ్రిక్స్) ఉపయోగించవచ్చు.

| క్ర.సం. | దీనికొరకు | వ్యూహాలు |
|---|---|---|
| 1 | దృష్టిలోపం గలిగిన పిల్లలు | • రంగు చాక్‌పీసులు, స్కెచ్ పెన్‌లు మొదలైనవి ఉపయోగించవచ్చు.<br>• నల్లబల్లపై పెద్ద అక్షరాలు రాయండి. ముందు వరసలో, మరియు మరింత వెలుతురు కొరకు కిటికీల దగ్గరల్లో కూర్చోపెట్టడం. |
| 2 | వినికిడి లోపం ఉన్న పిల్లలకు | • వినికిడి లోపం ఉన్న పిల్లలు టీచర్ దగ్గర కూర్చోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలి.<br>• ఉపాధ్యాయుడు బిగ్గరగా, స్పష్టంగా, ఆపుతూ మాట్లాడాలి.<br>• ఒకవేళ అవసరం అయితే టీచర్ మళ్ళీ చెప్పాలి. |
| 3 | మానసిక వికలాంగులు, మేధోవైకల్యంగల పిల్లలు | ఇలాంటి పిల్లలు మౌఖిక భాషలో ఇబ్బందులు ఎదుర్కోవచ్చు (అనర్గళత): చదువడం (పదాలను దాటవేయడం): కంటి-చేతి సమన్వయం (అవిధేయత లేని చేతిరాత) మరియు సూచనార్థక భాషను అర్థం చేసుకోవడంలో. తమ స్వంత సృజనాత్మకత మరియు సహనం ద్వారా టీచర్లు తగిన వ్యూహాలను రూపొందించుకోవచ్చు: వారు సహోద్యోగులను సంప్రదించాలి. DEGSN, NCERT ని కూడా సంప్రదించవచ్చు. |



SCERT TELANGANA

| క్ర.సం. | | వ్యూహాలు |
|---|---|---|
| 4 | ప్రతిభావంతమైన పిల్లలు | ఇటువంటి పిల్లలకు వైవిధ్యభరిత ఆలోచనల దిశగా కృత్యాలను రూపొందించడం. ఉదాహరణ: ఈ పిల్లలు వినడానికి మరియు మాట్లాడటానికి పాఠ్యపుస్తకంలోని విభాగం బిగ్గరగా చెప్పటానికి చాలా ఊహాత్మకంగా స్పందించవచ్చు. అదనంగా కొత్త పదజాలం మరియు కొంచెం క్లిష్టమైన, జ్ఞానాత్మక స్థాయికి అనుగుణంగా ఉన్న పలు గ్రంథాలను వారికి అందించవచ్చు. |

***పదజాలం :***

భాషాభ్యసనంలో పదజాలాభ్యసం అనేది ప్రాథమిక దశ. అలాగే జీవితాంతం కొనసాగే ప్రక్రియ కూడా. పదజాలం విస్తృతంగా ఉండవచ్చు (పదాల సంఖ్య) మరియు పలు అర్థాలను కలిగి ఉండవచ్చు. (ఒక పదం యొక్క బహుళ అర్థాలు). పదజాలం పరిధి నేరుగా పఠనావగాహనతో ముడిపడి ఉంటుంది. కేవలం పిల్లలకు కొత్త పదాల యొక్క నిర్వచనాలను ఇవ్వడం అనేది వారి అవగాహనను మెరుగుపరచడానికి సరిపోదు. పిల్లల మనసులు నిర్వచనాన్ని నిలుపుకోలేకపోవచ్చు, భవిష్యత్తులో ఎప్పుడైనా చదివే సందర్భంలో ఈ పదాలను ఎదుర్కొన్నప్పుడు స్తబ్దంగా ఉంటారు. అయితే, సందర్భోచితంగా ఒక కొత్త పదానికి అర్థాన్ని పిల్లలు గ్రహిస్తే, అవగాహనా స్థాయి గణనీయంగా పెరుగుతుంది. కింద ఇచ్చిన కొన్ని వ్యూహాలను చూడండి.

- ఒక పదం గురించి ఐదారు వాక్యాలు చెప్పడం ద్వారా అర్థాన్ని గ్రహించేలా చేయడం.
- వాక్యాన్ని తిరిగి చదువడం మరియు ఆయా సందర్భాలపై / పరిస్థితులపై ప్రతిస్పందించడం.
- సులభంగా ఊహించడానికి సూచనలు ఇవ్వడం.

దీనివల్ల పిల్లలు సొంతంగా భావాన్ని గ్రహిస్తారు. పదం యొక్క అభినయం ద్వారా లేదా చిత్రం చూడడం ద్వారా ఆ పదం యొక్క అర్థాన్ని గ్రహిస్తారు. పదాన్ని శబ్దాన్ని పోల్చుకుంటారు.

***అభ్యసన ఫలితాలు - పదజాలం (4వ తరగతి) :***

అభ్యసన ఫలితాలతో పదజాల కృత్యాలను చేద్దాం.....

| బోధనాప్రక్రియలు | అభ్యసన ఫలితాలు |
|---|---|
| • ప్రారంభం నుండి ముగింపు, 'పుట్టుక నుండి చావు' వంటి పద బంధాలను గుర్తించడం.<br>• అక్షరక్రమం మరియు అర్థాన్ని తెలుసుకోవడానికి నిఘంటువును ఉపయోగించడం.<br>• పదాలు/పదబంధాలు/వాక్యాలు/చిన్న పేరాలు తెలిసిన మరియు తెలియని విషయాల ఉక్తలేఖనం.<br>• సందర్భోచితంగా ఆంగ్లపదజాలం పెంపొందించడం.<br>• సందర్భానుగుణంగా అపరిచిత పదాలకు అర్థం తెలుసుకోవడం. | • సరళమైన గళ్ళ నుడికట్లును (క్రాస్ వర్డ్ పజిల్స్) పరిష్కరించడం, గొలుసుకట్టు పదాలు (అంత్యాక్షరి) రాయగలగడం.<br>• సందర్భాన్ని బట్టి చదువడం ద్వారా తెలియని పదాల యొక్క అర్థాన్ని రాబట్టడం.<br>• సంక్షిప్త పేరాలు (7-8 వాక్యాలు) రాయడం / ఉక్తలేఖనం రాయడం.<br>• అక్షరక్రమాన్ని మరియు అర్థాన్ని తెలుసుకోవడానికి నిఘంటువును ఉపయోగించడం. |

## దృష్టాంతం-4

కాగితం ముక్కల మీద కింది పదాలను రాయండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| Moon | Break | Fall | Rain | Light | Water | Fast | Bow |

రెండు పదాలను కలిపి కొత్తపదాన్ని తయారుచేయమని పిల్లలను అడగండి. కొత్త పదజాలం దిగువ వ్యూహాల ద్వారా మరింత బలోపేతం అవుతుంది :

- అప్పటికప్పుడే నిర్వహించే కృత్యం (బొమ్మలు గీయడం, వీడియో చూడడం, హస్తకళలు)
- పదం మరియు దాని ఇతర అర్థాలు గురించి చర్చించడం
- సందర్భాన్ని బట్టి పదాన్ని చదువడానికి బహుళ అవకాశాలు
- పద రచన విడిగా కాకుండా పదబంధాలు మరియు వాక్యాల్లో రాయడం.

***వ్యాకరణం :***

'వ్యాకరణం' అనే పదాన్ని వినగానే సాధారణంగా 'కష్టం', 'విసుగు', 'చిరాకు' వంటి స్పందనలు వస్తాయి. ఒక భాషకు లిపి లేకపోతే దానికి వ్యాకరణం కూడా లేదని కొందరి భావన. ప్రతి భాషలోనూ వ్యాకరణం అంతర్లీనంగా ఉంటుంది. సందర్భోచితంగా వ్యాకరణం ఉత్తమంగా బోధించవచ్చు. మాతృభాషలో వ్యాకరణ పరంగా సరైన వాక్యాలు నిర్మిస్తారు. మనం తప్పులు చేసినప్పుడు ఒత్తిడి లేని పద్ధతిలో భాష మాట్లాడేవారు సరిచేస్తారు, లేదా భాషను తెలుసుకోవడంవల్ల మనమే సరిదిద్దడం జరుగుతుంది. పిల్లలు సరైన అవగాహన కల్పించడానికి అర్థవంతమైన సందర్భం ఇవ్వాలి. ఒక అమూర్త భావనలను తెలియజేయడానికి ఉపయోగపడుతుంది.

## దృష్టాంతం-5

ఉదాహరణకు, ప్రత్యక్ష-పరోక్ష ప్రసంగం బోధన కోసం, నివేదించే భావన పిల్లలందరికీ తెలిసే ఉంటుంది. అయినప్పటికీ, వారు ఇబ్బందిపడుతుంటారు. ఎందుకంటే వారు 'నియమాల ద్వారా ఆలోచిస్తారు' దిగువ పేర్కొన్న కృత్యం ద్వారా ఆ భావనను బోధించడం అనేది ఒక మెరుగైన మార్గం, ముగ్గురు పిల్లలను పిలిచి, వారు తరగతికి ఎదురుగా కూర్చునేలా చేయండి. ఇద్దరు పిల్లలు ఒక వైపు కూర్చుంటారు, మూడవవారు వారి నుండి కాకుండా కొద్దిగా దూరంగా కూర్చుంటారు.

మొదటి విద్యార్థి : మీ సైకిల్ అమ్మారా?

రెండవ విద్యార్థి : ఇంకా దాని గురించే ఆలోచిస్తున్నాను.

(మొదటి విద్యార్థి మూడవ విద్యార్థి దగ్గరకు వెళుతాడు.)

మొదటి విద్యార్థి మూడవ విద్యార్థితో : 'సైకిల్ అమ్మేశారా?' అని నేను అడిగితే, ఇంకా దాని గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పాడు. దిగువ వ్యూహాల ద్వారా టీచర్ దోషాలను తక్కువ చేయవచ్చు :

- చిన్న చిన్న విషయాల ద్వారా భావనలు కల్పించడానికి అభ్యాసం కల్పించాలి.
- పిల్లలు ప్రతిబింబించేలా ప్రోత్సహించడం
- "ఆ సౌండ్ సరిగ్గా ఉంటుందా?" అని పిల్లలను అడగడం.
- కొత్త వ్యాకరణ భావనను ఈ కింది వ్యూహాల ద్వారా బలోపేతం చేయవచ్చు.
- సందర్భోచిత వాక్యాల ద్వార వ్యాకరణాంశాలు వివరిస్తే భావనలు నేర్చుకోగలుగుతారు.
- పిల్లల వాతావరణానికి చెందిన ఎక్కువ స్థాయిగల సాహిత్యాన్ని ఎంచుకోవడం.

సందర్భోచితంగా వ్యాకరణాన్ని బోధించడంవలన వాస్తవమైన భావనలు అవగాహన చేసుకుంటారు.

| బోధనాప్రక్రియలు | అభ్యసన ఫలితాలు |
|---|---|
| ప్రత్యేక పరిస్థితుల ద్వారా వ్యాకరణ సూత్రాలను విషయానుగుణంగా అర్థం చేసుకుంటారు మరియు సందర్భానుసారంగా నామవాచకం, సర్వనామం, క్రియలు, కాలాలు, వచనాలు, విశేషణం మొదలగునవి అర్థం చేసుకొంటారు. | • సరైన రాయడంలో మరియు మాట్లాడడంలో వ్యాకరణ అంశాలను ఉపయోగిస్తారు (నామవాచకం, సర్వనామం, క్రియా విశేషణం, వచనాలు మొదలగునవి).<br>• ఇంగ్లీషు / బ్రెయిలీ సహాయంతో వినడం, చూడడం ద్వారా వాక్యనిర్మాణాన్ని చేయడం. |

## దృష్టాంతము : 6

**పాఠము పేరు : సాహసి బిత్తో**

హిందీ భాషా పాఠ్యపుస్తకము 'రిమ్‌ఝిమ్' 3వ తరగతిలో ఒక పంజాబీ జానపద కథ కలదు. 'సాహసి బిత్తో' ఈ కథ బిత్తో అనే మహిళ ఏ విధంగా తన తెలివితేటలు, సమయస్ఫూర్తి, నిర్భయత్వం ద్వారా సమస్యలను ఎదుర్కొన్నది మరియు కాపాడుకొన్నది తెలియజేస్తుంది. 'కథ' అనే ప్రక్రియలోని ఈ పాఠం పిల్లలతో భాషా సామర్థ్యాల అభివృద్ధి భాషాస్థితి మరియు నైపుణ్యాలను అర్థం చేసుకోవడం మరియు విభిన్న సందర్భాలలో భాషా ప్రయోగము మరియు సామాజిక ఒప్పందాల పట్ల సున్నితత్వంతో అల్లుకున్న అనేక అవకాశాలను కలిగిఉంది. ఆసలు కథ అనేది చెప్పుటకు ఉంటుంది మరియు కథ చెప్పుట అనేది ఒక కళ. కథ చెప్పేటువంటి వ్యక్తి యొక్క ఊహ, హావ భావాలు మరియు హెచ్చు-తగ్గులు ఎలా ఉండాలంటే విద్యార్థి కథకునితో పాటు అనుభూతి చెందేవిధంగా ఉండాలి. కథ యొక్క సంఘటనలు తమ దగ్గరలో జరుగుతున్న అనుభూతి పొందాలి మరియు కథతో పాటు స్వయంగా మమేకంకావాలి.

SCERT TELANGANA

**ఆలోచన - అంశాలు**

- ఇప్పటి వరకు మీరు చదివిన లేక విన్న కథలలో, మీకు ప్రత్యేక అంశాలు ఏమైనా కనబడ్డాయా?
- కథ ఏ విధంగా భాషాశైలి మరియు సామాజిక ఒప్పందాలతో కూడి ఉంటుంది?

రండి మనం మీతా యొక్క తరగతికి వెళదాం. మీతా 3వ తరగతి ఉపాధ్యాయురాలు మరియు ఈ రోజు ఆవిడ పిల్లలతో సాహసబిత్తో కథను గురించి మాట్లాడబోతున్నది.

**తరగతి ప్రారంభము :**

మీతా తరగతిలోకి వస్తూనే రోజులాగానే అందరి పిల్లలతో వారి గురించి మాట్లాడే కార్యక్రమం ప్రారంభించింది. ఇది పూర్తిగా వ్యక్తిగత మాటామంతి. మోహిత్ జ్వరము ఎలా ఉంది? మందు తీసుకొన్నాడా? రేష్మ నిన్న స్కూల్ నుండి ఇంటికి వెళ్ళి ఏమి చేసింది? పిల్లలు ఏఏ పుస్తకాలు చదివారు? ఈ రోజు మరికొన్ని పుస్తకాలు మన తరగతి గ్రంథాలయంలో చేరబోతున్నాయి. ఎవరికైనా విరామ సమయంలో పెన్సిల్ దొరికిందా? రెహానా యొక్క పెన్సిల్ దొరకడం లేదు. మొదలగునవి పిల్లలకు కూడా తమకు తెలిసిన విషయాలు తెలిపారు. జ్వరము తగ్గింది. మందు వాడుతున్నారు. మేము పుస్తకము ఎండలో పెట్టాము వర్షములో మొత్తం పుస్తకాలు తడిసిపోయాయి. ఈ రోజు ఏ పుస్తకాలు వచ్చినాయి మేడమ్? అందులో కథల పుస్తకం ఏమైనా ఉన్నదా? అవును మేడమ్ ఇదిగో పెన్సిల్! అక్కడ తలుపువద్ద పడిఉన్నది మొదలగునవి. పిల్లలకు తమకు తెలిసిన ఇంకొన్ని విషయాలు చెప్పసాగారు. ఎలుక బట్టలు కొరికింది. చిన్న తమ్ముడు బస్తానుండి పుస్తకము తీసుకొన్నాడు. మొదలగునవి. నందిని కూడా తన గురించి ఏమని చెప్పింది అంటే తరగతిలోని అందరూ విద్యార్థుల దృష్టి అటు మరలింది. మీకు తెలుసా, నేను నిన్న దారిలో చాలాపొడవైన పాము చూశాను. మీతా మరియు తరగతిలోని పిల్లలందరు ఆసక్తిగా వింటున్నారు. తరువాత ఏమైందో అని. అందరూ పాము గురించి మాట్లాడటం మొదలుపెట్టారు. నీవు పామును చూసి భయపడ్డావా? పాము తనంటతానే వెళ్ళిపోయిందా లేక నీవు తరిమేశావా? పాము పారిపోవడంలో నీకు ఎవరైనా సహాయం చేశారా? మొదలగునవి. మీతా నల్లబల్లపై నందిని గురించి రాసింది.

**నేను దారిలో చాలా పొడవైన పాము చూశాను! (ఆవిడ నల్లబల్లపై రాసిన వాక్యాన్ని చదవమని చెప్పింది)**

ఏ పిల్లలైతే చదువలేకపోతున్నారో వారికి చదువడంలో మీతా సహాయం చేసింది మరియు వేలుపెట్టి వాక్యాన్ని చదివింది. ఇపుడు మీరు వాక్యాన్ని చదువండి అని పిల్లలతో చెప్పింది. పిల్లలతో జరిగిన ఈ అనధికార మాటా...మంతిని "ఈరోజు మాట" అని కూడా పిలవవచ్చు. ఇది పిల్లలలో చెప్పడం-వినడం మరియు చదువడం-రాయడం యొక్క సార్థక అవకాశాలను ఇస్తుంది. దానితోపాటు వారిని తరగతిలో సహజంగా ఉంచుటకు, తమభావాలు తెలిపే అవకాశాలు మరియు ధైర్యము, తమ మాటలను తమ భాషలో తెలిపే అవకాశాన్నిస్తుంది. ఇతరుల మాటలను ధైర్యంగా వినే తమ అనుభవాలను పంచుకొనే తరగతి ప్రక్రియలతో తనను జోడించుటలో మరియు చర్చాగోష్ఠులలో క్రియాశీలకంగా పాల్గొనుటలో సహాయం చేస్తుంది. పిల్లలకు తమ భావాలు క్రమ పద్ధతిలో చెప్పే అవకాశాలు దొరుకుతాయి. పిల్లలతో పాటు చర్చలో పాల్గొనుటకు ఉపాధ్యాయుడు కూడా సంసిద్ధుడై తన అనుభవాలు పంచుకోవాలి.

SCERT TELANGANA

**భాష నేర్చుకొనే – నేర్పే క్రమములో మూల్యాంకనం :**

**మీతా ఏమి చూసిందంటే** ....?

- తరగతిలోని పిల్లలందరూ నందినికి పాము కనబడిన విషయంలో ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. ఇది వారి యొక్క ఆసక్తిరంగం.
- నందిని ఎక్కువ ఆత్మవిశ్వాసముతో తన అనుభవం చెప్తుతున్నది. ఆవిడ చెప్పే శైలిలో భావవ్యక్తీకరణ నైపుణ్యం ఉన్నది.
- మోహన్ చాలానెమ్మది స్వరంతో అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తున్నాడు. మాట చెప్పేటపుడు తనచూపు కిందికి ఉంటుంది.

ఝునియా తన మాండలిక భాషలో చెప్పింది. మా కొంపలో పాము జొరబడ్డె. మాయమ్మనే పామును జొస్తే భయపడ్లా (మా ఇంట్లో కూడా పాము వచ్చింది. పామును చూసి నేను భయపడలేదు.) తను తనభాషలో ఆత్మవిశ్వాసంతో చెప్పగలిగింది కాని శుద్ధతెలుగులో మాట్లాడుటకు బెదురుతుంది.

**కథ చెప్పుట :**

మీతా నందిని మాటతోనే తరువాత మాట జోడిస్తూ చెప్పింది. "మీకు తెలుసా ఒకసారి బిత్తో ముందు కూడా ఇటువంటి సమస్య వచ్చింది. కాని ఆవిడ పోరాటము పాముతో కాదు. సింహంతో మీకు తెలుసా? ఆవిడ సింహాన్ని ఎలా ఎదుర్కొందో?" ఇప్పటివరకు పిల్లల మనసులో బిత్తో ఎవరు? తన సింహాన్ని ఏమి చేసింది? అనే ఉత్కంఠ మొదలైంది. రోహిత్ అడిగాడు. "బిత్తో ఎవరు? సింహం ఆవిడను ఏమి చేసింది!" అపుడే ముదిత యొక్క మాట వినిపించింది. హు! సింహము బిత్తోను ఏదో చేయడం కాదు. బిత్తోనే సింహాన్ని ఏదో చేసింది. అర్థమైందా రోహిత్. మీరు బిత్తో కథ చెప్పండి. తరగతిలో పిల్లలందరు అడగడం మొదలుపెట్టారు. మీతా "సాహసి బిత్తో" కథను పూర్తి భావవేశంలో తనశైలిలో చెప్పడం ప్రారంభించింది.

ఈ కథ పంజాబ్‌ది. పంజాబ్‌లోని ఒక ఊరిలో ఒకరైతు తన కుటుంబంతో ఉండేవాడు. ఇద్దరు సంతానము. బబిలీ మరియు జీత్. తన భార్యపేరు బిత్తో !... కథ విన్న తర్వాత మీతా పిల్లలతో కథ గురించి చర్చించింది.

- మీకు బిత్తో యొక్క ఏ మాట ఎక్కువగా ఇష్టం మరియు ఎందుకు?
- సింహం బిత్తోని రాక్షసి అని ఎందుకు అనుకుంది?
- సింహం అయితే పరిగెత్తి పారిపోయింది కాని తోడేలుకు ఏమై ఉంటుంది?
- ఒకవేళ కథలో సింహం స్థానంలో ఏనుగు ఉన్నట్లయితే బిత్తో ఎలా ఎదుర్కొనేది?
- ఒకవేళ బిత్తో స్థానంలో నీవు ఉంటే సింహాన్ని ఎలా ఎదుర్కొనేవాడివి?
- నీవు ఎపుడైనా ఏదైనా ఉపాయంతో సమస్యను ఎదుర్కొన్నావా? ఎలా?
- ఒకవేళ ఈ బిత్తోయొక్క కథను నీవు మీ నాయనమ్మకు చెప్పాల్సివస్తే ఎలా చెపుతావు? నీ భాషలో కథ చెప్పు.



SCERT TELANGANA

మీతా కథపై చర్చించడానికి పిల్లలలో తర్కశక్తి, ఊహాశక్తి, అంచనావేయుట, తన అనుభవాలు జోడించే అవకాశాలు ఉన్న ప్రశ్నలను ఎంచుకొన్నది. ఇది అవసరం కూడా! మీతా యొక్క ప్రశ్నలలో కనపడే అంశాల పరిధి ఏమంటే పిల్లలు కథ యొక్క పాత్రలు మరియు సంఘటనల గురించి తమ ప్రతి స్పందన లేదా అభిప్రాయం తెలుపగలిగేవి. సంభాషణల్లో ప్రశ్నల స్వరూపం మరియు దిశ నిశ్చయించుటలో పిల్లల జావాబులు మరియు ప్రతిస్పందనలు ప్రముఖపాత్ర నిర్వహిస్తాయి. పిల్లల సమాధానాల నుండే తరువాతి ప్రశ్నలు వస్తాయి. పిల్లల భాషా వికాస సందర్భంలో వారికి ఇవి తెలియపరచవలసినవేమంటే.

- వారు తెలిపిన విషయానికి ప్రాధాన్యత కలదు.
- వారు తమ అభిప్రాయాలు తమభాషలో కూడా చెప్పవచ్చు.
- వారు తమ అభిప్రాయాలు తమ పద్ధతులలో తెలిపే స్వతంత్రం కలిగి ఉన్నారు.
- తరగతిలోని మిగతా పిల్లలు కూడా వారి మాటలను శ్రద్ధగా వింటారు.
- వారి అభిప్రాయాలు మరియు ప్రతిస్పందనలు మిగతా పిల్లలతో వేరుగా ఉండవచ్చు.
- సరిగా చెప్పలేకపోతే వారికి దండన ఉండదు.
- వారికి అన్ని ప్రశ్నలకు జవాబులు తెలియాల్సిన అవసరం లేదు.
- వారు కూడా ఉపాధ్యాయురాలిని ప్రశ్నలు అడగవచ్చు.

**ఆలోచన – అంశాలు :**

***భాష నేర్చుకొనే – నేర్పే సందర్భంలో***

- అనధికారిక మాటా–మంతి (ఈరోజు మాట) మరియు కథ చెప్పుట–వినుట ఏ ఉద్దేశాలను పూర్తి చేయుటలో సహాయపడతాయి?
- మీతా యొక్క తరగతిలో ఏ విషయాలు మీకు ప్రత్యేకంగా అనిపించాయి మరియు ఎందుకు?
- ప్రశ్నల స్వరూపం ఎందుకు ప్రాధాన్యత కలిగి ఉన్నది?

అసలు పిల్లలతో కలిసి సంభాషించడం మరియు కథ చెప్పుట–వినుట ద్వారా పిల్లల వినుట–మాట్లాడుట నైపుణ్యాలు ఒకేసారి వృద్ధి జరుగుతున్నవి. భాషా సామర్థ్యాలలో పరస్పర సంబంధముంటుంది. మరియు అవి ఒకదానిమీద మరొకటి ప్రభావం చూపుతాయి. భాషా సామర్థ్యాలను ఏదో ఒక నిశ్చిత క్రమములో వృద్ధిచేయడం లేక వాటిని వేరు వేరు వర్గాలలో ఉంచుట సాధ్యంకాదు. ఎపుడయితే పిల్లలు ఇతర పిల్లల లేక ఉపాధ్యాయురాలి మాటలను ధైర్యంగా వింటున్నారో అపుడు వారి ఆలోచనలు, ఆలోచనల వ్యక్తీకరణను (శబ్దకూర్పు, వాక్యసంరచన, చెప్పేశైలి, హెచ్చు–తగ్గులు, వేగం మొ॥వి) కూడా దృష్టిలో పెట్టుకుంటారు. మంచి శ్రోత అవడం ప్రభావవంతమైన వక్తగా మారడంలో సహాయపడుతుంది. వినడం ఒక క్రియాశీల ప్రక్రియ వినే సందర్భంలో మెదడులో నిరంతరం ఆలోచన చర్చలు జరుగుతూ ఉంటాయి. మీతా కథ చెప్పే సందర్భంలో పిల్లల ఆలోచనలు ఇలా ఉండవచ్చు! సింహం రైతును ఎందుకు చంపలేదు? / బిత్తో కూడా ఎంతో తెలివిగలది / నేను కూడా సింహాన్ని ఇలానే ఎదుర్కొంటాను / సింహం

ఎంత మూర్ఖురాలో కదా! / మొదలగునవి సంభాషణ సందర్భంగా పిల్లలు అడిగిన ప్రశ్నలు వారియొక్క శ్రవణయోగ్యతను సూచిస్తున్నాయి. చివరకు పిల్లలు ఏమి వింటున్నారు? మరియు ఏ అర్థములో తీసుకొంటున్నారు? తరగతిలోని చాలా మంది పిల్లలు లక్ష్య (శుద్ధ) భాషను కాక తమ మాతృభాషలో మాట్లాడి ఉంటారు. ఉదాహరణకు: అస్సామీ భాషా తరగతిలో ఏదో విద్యార్థి ఖాసి లేదా సంథాలి భాషలో మాట్లాడగలడు. దీనిని మీరు స్వీకరించండి. ఈ విధంగా చేయడం వల్ల అతను లక్ష్యభాష నేర్చుకొనుటకు, లక్ష్యభాషలో అనుసంధానించుటకు సహాయపడుతుంది. పిల్లల మాతృభాష లక్ష్యభాషా సాధనలో ప్రభావం చూపుతుంది. దీనిని రూపొందించండి. మాతృభాషా ప్రభావం లేక తరగతిలో దాని స్థానాన్ని అంతమొందించే ప్రయత్నం పిల్లల అహాన్ని అంతమొందించడం అవుతుంది. ఎందుకంటే భాష యొక్క ప్రశ్న అహానికి సంబంధించిన ప్రశ్న కూడా!

**కథ యొక్క పేరు (శీర్షిక)**

ఏ కథ యొక్కపేరు అయినా ఆ కథ యొక్క ముఖ్యవిషయం / ముఖ్య సంఘటన లేక ముఖ్య భావాన్ని సూచిస్తుంది. మీతా 'సాహసిబిత్తో' కథయొక్క శీర్షిక గురించి పిల్లలతో సంభాషణ ప్రారంభించింది మరియు అడిగింది.

- ఈ కథకు 'సాహసి బిత్తో' అనే పేరు ఎందుకు పెట్టారు?
- ఒకవేళ రైతే సాహసం చూపి ఉంటే కథపేరు ఏమి ఉండేది?
- నీవు కథకు ఏపేరు సూచిస్తావు?

**పిల్లలు సూచించిన పేరు**

*సాహసి బిత్తో మరియు పిరికి సింహం*

*బిత్తో యొక్క సమయస్ఫూర్తి*

*తెలివిగల బిత్తో*

కథ యొక్కపేరు / శీర్షిక గురించి జరిగిన సంభాషణ పిల్లలకు కథ యొక్క ముఖ్యసంఘటనలు, పాత్రల విశ్లేషణ చేయుట లేక వారిగురించి ఆలోచింపజేసే అవకాశాలు కల్పిస్తుంది. కథకు తను సూచించిన పేరు ఇవ్వడం పిల్లల తర్కశక్తి మరియు ఊహాశక్తి పెంచుటలో సహాయపడుతుంది. భాషను సృజించుట ఉండనే ఉంది.

**ఆలోచన - అంశాలు**

కథ యొక్క శీర్షిక ఏఏ అంశాల ఆధారంగా ఉంటుంది? మరియు పిల్లలలో దీనికి సంబంధించిన అవగాహన కల్పించుటకు ఏఏ పద్ధతులు అనుసరిస్తారు?

**కథ విభిన్నశైలిలలో:**

కథ ఆధారంగా అనేక రకాల కృత్యాల ద్వారా పిల్లల భాషాభివృద్ధికి అవకాశాలు కల్పించవచ్చు. ఏదైనా సంఘటనను మార్చి కథను ముందుకు తీసుకువెళ్ళడం లేక కథ యొక్క ముగింపు మార్చుట ఇలాంటి కార్యాచరణే 'సాహిసి బిత్తో' కథకు సంబంధించిన స్థితిలో కూడా ప్రత్యేకతలు తెలియజేసి మీతా పిల్లలతో కథను తమ..తమ శైలిలో ముందుకు తీసుకువెళ్ళమని మరియు కథ యొక్క ముగింపు మార్చమని చెప్పినది. ఉదాహరణకు:

- ఒకవేళ రైతు సింహానికి ఆవును ఇస్తానని వాగ్దానం చేయకపోతే...?
- ఒకవేళ తోడేలుకు బిత్తో యొక్క నిజస్వరూపం తెలియకపోతే...?
- ఒకవేళ బిత్తో సింహాన్ని చూసి భయపడితే...?

**పిల్లలు రాసిన కథ**

*ఒకవేళ బిత్తోకు తోడేలు వాస్తవం తెలియయపోతే-*

- *అతడు భయపడి తోకముడుచుకొని పారిపోయాడు.*
- *అతడు తన తోకను సింహంతో కట్టడు.*

కథలో ఇంకా అనేక స్థానాల్లో ఇలాంటి సంఘటనలు ఉండవచ్చు, ఒకవేళ ఇలా కాకుంటే, కథ ఎలాంటి ప్రత్యేకశైలిలో ముందుకు వెళ్ళవచ్చు లేక ముగింపు జరగవచ్చు? కథలో ఇలాంటి అనేక స్థానాల్లో కథను ముందుకు నడపవచ్చు లేదా ముగించవచ్చు అని పిల్లలతో చెప్పవచ్చు. ఉన్నత తరగతులలో పెట్టదగిన కార్యాచరణ ఏమంటే కథ యొక్క ఒకటి–రెండు సంఘటనలను మార్చవచ్చు కానీ వారికి తెలియజేయాల్సింది ఏమంటే, కథ యొక్క ముగింపు అదే విధంగా ఉండేలా కథను తయారుచేయాలి. కథ యొక్క ఒకపాత్రను మార్చి కూడా క్రొత్త పద్ధతిలో కథను కూర్చమని చెప్పవచ్చు. మనం ఎన్నిసార్లు కథ చుట్టూ మార్పులు చేస్తామో అన్నిసార్లు ఆలోచనల్లో, భాషయొక్క నిర్మాణం ప్రయోగములోకూడా మార్పుచోటుచేసుకొంటుంది. దీనివల్ల పిల్లలకు సూచనకు అనుగుణంగా భాష యొక్క వివిధ రూపాలను రాసేలా లేక ప్రయోగించే అర్థవంతమైన అవకాశాలు లభిస్తాయి.

**భాష నేర్చుకొనే – నేర్పించే క్రమములో మూల్యాంకనం**

**మీతా ఏమి చూసిందంటే :**

- ముదిత కాగితం మీద కథ రాయడం ప్రారంభించింది కానీ త్వరగానే దానిని చెరిపేసింది. మరల తిరిగి రాయడం ప్రారంభించింది.
- జావేద్‌కు 'తోడేలు' శబ్దం రాయడం రాలేదు కాబట్టి అతను పుస్తకం చూసి 'తోడేలు' శబ్దం రాసాడు.
- మోహిత్ నెమ్మది నెమ్మదిగా అక్షరాలు కలిపి రాసే ప్రయత్నం చేస్తున్నాడు.
- ఝూనియా తన మాండలికంలోనే కథ రాసింది. చెప్పడంలోగల ఆత్మవిశ్వాసం రాయడంలో కూడా కనిపించింది.
- ఆదిత్య తన అక్షర క్రమం (సొంత అక్షరక్రమం)లో రాసాడు. అతనికి ఎద ఇచ్చేవాణ్ణి (ఎద్దు) కని (కాని) పొలం ఎండిపోద్ది మరియు వరికి (వారికి) భోజనం దొరకదు.

**ఆలోచన – అంశాలు**

- పిల్లల ద్వారా కథనం నిర్మించే క్రమంలో కథను ముందుకు నడుపుట మరియు కథ యొక్క ముగింపు మార్పు భాషాభివృద్ధిలో ఎలా సహాయం చేస్తుంది? ఇక్కడ భాషాసామర్థ్యాలు – చెప్పడం మరియు రాయడం వెంట వెంటనే జరుగుతున్నాయి.
- కథను ముందుకు తీసుకెళ్ళడానికి మౌఖికంగా చేసిన పని అతనికి రాయడంలో సహాయపడుతుంది.

कहानी को अलग-अलग तरीके से आगे बढ़ाने का काम मौखिक भी हो सकता है और लिखित भी। मीता ने बच्चों से कहा— अगर कहानी में भेड़िए को बित्तो की असलियत मालूम न होती तो कहानी में आगे क्या होता /कहानी के अंत में क्या होता? कक्षा के सभी बच्चों ने अपनी-अपनी तरह से कहानी को आगे बढ़ाया और बताया। इसके बाद मीता ने कहा— ठीक है, अब तुम अपनी-अपनी कहानी को अपने-अपने तरीके से लिखो और कोई नाम (शीर्षक) भी दो। कक्षा तीन में यह संभव है कि बच्चे लेखन के अलग-अलग स्तर पर हों। कुछ बच्चे शब्दों को लिखने में तो कुछ वाक्य लिखने में संघर्ष कर रहे होंगे। कुछ बच्चों के पास अपनी बात तो हो लेकिन कहने के तरीके (लिखित अभिव्यक्ति) में दिक्कत आ रही हो। एक खास तरह से वाक्य-संरचना को शुरू कर



SCERT TELANGANA

एक अलग तरह की वाक्य-संरचना से वाक्य की समाप्ति भी हो सकती है। विशिष्ट भाषा-प्रयोग के उदाहरण भी देखने को मिल सकते हैं। कुछ बच्चे अभी भी आड़ी-तिरछी रेखाओं, स्ववर्तनी के स्तर पर होंगे। बच्चे जब लिखने की शुरुआत करते हैं तो कोई भी भाषा हो, आड़ी-तिरछी रेखाएँ खींचना भी लिखना होगा। यह भाषा-शिक्षण शास्त्रीय दायरे के अंतर्गत आता है।

**भाषा सीखने-सिखाने के दौरान आकलन**

मीता ने देखा कि –

- मुदिता ने कागज़ पर कहानी लिखना शुरू किया लेकिन जल्दी से मिटा भी दिया। फिर दुबारा लिखना शुरू किया।
- जावेद को 'भेड़िया' शब्द लिखना नहीं आया तो उसने किताब से 'भेड़िया' शब्द देखकर लिखा।
- मोहित धीरे-धीरे अक्षर बनाकर लिखने की कोशिश करता है।
- झुनिया ने निमाड़ी में ही कहानी लिखी। बोलने का आत्मविश्वास लिखने में भी झलक रहा था।

आदित्य ने अपनी वर्तनी (स्व-वर्तनी) में लिखा- उसे बैल दे देता। फ़र्र खेत सूख जाता और उने भोजन नहीं मिल पाता।

**चिंतन-बिंदु**

बच्चों द्वारा अपनी कहानी गढ़ने के क्रम में कहानी को आगे बढ़ाना और कहानी का अंत बदलना भाषा-विकास में किस तरह से मदद करते हैं?

यहाँ भाषा क्षमताएँ— बोलना और लिखना साथ-साथ चल रही हैं! कहानी को आगे बढ़ाने के लिए मौखिक रूप से किया गया काम उसे लिखने में मदद करता है।

### కథను చదువుట

చదువడం ఒక అర్థవంతమైన ప్రక్రియ. దీంట్లో పిల్లలు పాఠ్యవస్తువు నుండి తమ కొరకు అర్థాన్ని సృష్టించుకొంటారు. ఒకే పాఠ్యవస్తువు నుండి తమ కొరకు అర్థనిర్మాణం చేస్తారు. ఒకే పాఠ్య వస్తువు వేరు వేరు పిల్లలకు వేరు వేరు అర్థాలను ఇవ్వగలదు. భావాన్ని బట్టి పాఠాన్ని చదువడం అనేది అర్థం తెలుసుకొనుటకు సహాయపడుతుంది. మీతా మొదట 'సాహసి బిత్తో' కథలో ఉన్న బొమ్మలపై పిల్లలతో సంభాషణ ప్రారంభించింది. దీనికి రెండు కారణాలు కలవు. మొదటిది పిల్లలు 'సాహసి బిత్తో' పాఠం విని ఉన్నారు. కథ గురించి జరిగిన కొంత సంభాషణ చదువడంలో సహాయపడుతుంది. రెండవది బొమ్మలు చదివేటపుడు ముద్రించి ఉన్న సామాగ్రి గురించి అంచనా వేయడంలో సహాయపడుతుంది. బొమ్మల ఆధారంగా పిల్లలు ముద్రించి ఉన్న కథ చదివే ప్రయత్నం చేయగలరు. మీతా కథలో వేరు వేరు పేజీలలో ముద్రించి ఉన్న కథ చదివే ప్రయత్నం చేయగలరు. మీతా కథలో వేరు వేరు పేజీలలో ముద్రించి ఉన్న బొమ్మలవైపు పిల్లల దృష్టినిమరల్చి సంభాషణ ప్రారంభించింది.

- మొదటి బొమ్మలో కథ యొక్క ఏ భాగము ఉన్నది?
- బిత్తో మరియు రైతు మధ్య ఏ సంభాషణ జరుగుతూ ఉండవచ్చు?
- రెండవ బొమ్మలో కథ యొక్క ఏ భాగము ఉన్నది?
- బిత్తో చేతిలో ఏముంది? ఎందుకు?
- సింహం భయపడుతున్నట్లు అనిపిస్తుందా?



SCERT TELANGANA

కరదీపిక
10

మీతా పిల్లలకు కథ చదివి వినిపించడం ప్రారంభించింది. ఒకరైతు ఉండేవాడు. అతని భార్యపేరు? 'బిత్తో' పిల్లలందరూ ముక్తకంఠంతో చెప్పడం ధ్వనించింది. మంచిది! మరి కథలో 'బిత్తో' అనేది ఎక్కడ రాయబడినది? అని మీతా అడగడంతో పిల్లలందరు 'బిత్తో' శబ్దంపై వేలు ఉంచి చూపించారు. వారు ఇప్పటివరకు 'బిత్తో' పదంతో పరిచయం ఏర్పరచుకొని ఉన్నారు.

మీతా తరువాత కథ చదువడం ప్రారంభించింది. పిల్లలు కూడా కథ చదివారు. చదివే సందర్భంలో తరగతిలోని పిల్లలు వేరు వేరు స్థాయిలలో ఉంటారు. కొంతమంది పిల్లలు ఇపుడే అక్షరాలను కలిపిచదివే ప్రయత్నం చేస్తుంటే, కొంతమంది నెమ్మదిగా ముద్రించిన కథను చదువుతున్నారు. కొందరు అంచనా వేస్తూ చదువుతున్నారు. ముదిత కథయొక్క ఒక వాక్యం 'బిత్తోకు ఒక ఉపాయం తట్టెను' తను చెప్పింది. నీవు వెంటనే పొలానికి వెళ్ళి నా బిత్తో నీ ఆహారం కొరకు ఒక గుర్రం తీసుకువస్తుందని సింహానికి చెప్పును ఈ విధముగా చదివింది.

బిత్తోకు ఒక ఉపాయం తట్టింది. "నీవు త్వరగా పొలానికి వెళ్ళి సింహంతో చెప్పు నా భార్య నీవు తినడానికి ఒక గుర్రం తెస్తున్నది." అని.

ముదిత కథలో ముద్రించిన కొన్ని పదాల స్థానంలో తన సొంతపదాలను ఉపయోగించింది. ఈ 'చదువడం' అనేది ముదిత "అర్థం చేసుకునే చదువుతుంది." అని తెలియజేస్తుంది. ఎందువల్ల అనగా అర్థం అదే! అసలు కథ ఎప్పుడు మొదలవుతుందో, అపుడు పిల్లల మెదడులో తన ఆ కథ తనకనుగుణంగా తన మాటలలో ముందుకు సాగుతుంది. అయితే అర్థం అలాగే ఉంటుంది. ముదిత ఏ శబ్దాలను అయితే ప్రయోగించిందో వాటిద్వారా అదే అర్థం వస్తుందని మనం చూడగలం. చదివేటపుడు పిల్లలు అవసరాలకనుగుణంగా మీతా వారి చదువులో సహాయం చేసింది. పిల్లలలో చదువడం నేర్చుకోవడం కొనసాగేలా ధైర్యాన్ని పెంచింది.

**భాష నేర్చుకొనే - నేర్పే క్రమములో మూల్యాంకనం**

***మీతా ఏమి చూసిందంటే .....?***

- శ్యామల ముద్రించబడిన కథను తనశైలిలో చదువుతుంది.
- అలీ పూర్తి వాక్యం యొక్క ప్రత్యేక శబ్దాన్ని వేరు చేసి చదువుతున్నాడు.
- జావేద్ చదివే సందర్భంలో పోరాట స్థాయిలో ఉన్నాడు. అతను ఒకే శబ్దాన్ని రెండు మూడు సార్లు తిరిగి చదివి తరువాత మరోశబ్దం చదువుతాడు.

**ఆలోచన - అంశాలు :**

- మీ అభిప్రాయంలో అలీ మరియు శ్యామల యొక్క చదువడంలో తేడాఏమిటి?
- చదువడం నేర్చుకొనే ప్రక్రియలో శబ్దాలను తిరిగి చదువడం లేక ముద్రించిన శబ్దాల స్థానములో వేరే శబ్దాల ప్రయోగం సబబేనా?
- 'చదువడం'లో ఏది ప్రాధాన్యత కలది? వేగంగా చదువడం లేక అర్థాన్నిస్తుందా? ఎందుకు?



SCERT TELANGANA

**భాష మరియు సామాజిక ఒప్పందము :**

ఈ కథ ద్వారా పిల్లలతో కలసి మహిళలు పనిచేసే పరిస్థితి గురించి మాట్లాడవచ్చు.

- నీవు ఇంటిలో ఏఏ పనులు చేస్తావు?
- ఇంటిలో ఎవరు ఏఏ పనులు చేస్తారు?
- నీవు నీ పరిసరాలలో మహిళలు మరియు బాలికలు ఎక్కడెక్కడ పనిచేస్తున్నారో చూశావా?
- మహిళలు మరియు బాలికలు ఏఏ పనులు చేస్తుండగా చూశావు?
- పనిచేసే సమయంలో వారికి ఎలాంటి ఆటంకాలు వస్తూ ఉండవచ్చు?
- పనిచేసే విషయంలో మహిళలు మరియు బాలికలు వేరే వాళ్ళకంటే తక్కువా? ఎందుకు?
- ఈ సంభాషణ పిల్లల్లో లింగ సంబంధ అనుభూతులను మేల్కొలిపేలా పనిచేస్తుంది. భాష యొక్క ఇంకొక్క పని సమాజాన్ని అర్థం చేసుకొనుట.

**ఆలోచన – అంశాలు**

సాహసి బిత్తో కథలో లింగ భేదముతో ముడిపడిన అనేక సమస్యలు ఉన్నాయి. 3వ తరగతి, 5వ తరగతి, 8వ తరగతి పిల్లలతో ఈ కథ ద్వారా లింగభేద సంబంధ సమస్యలపై మాట్లాడుతూ మీరు మీ ప్రశ్నలు మరియు ప్రతిస్పందనల మధ్య తేడా తీసుకువస్తారా? ఎందుకు?

**సందర్భము – భాష**

భాషలో సందర్భమునకు ఒక ప్రత్యేక ప్రాధాన్యత కలదు. ఇది సరైన అర్థం గ్రహించడానికి సహాయపడుతుంది. సందర్భము (స్థితి) మారడంతోనే అర్థం కూడా మారుతుంది. 'సాహసి బిత్తో' కథలో ఇలాంటి అనేక ప్రదేశాలు పిల్లలకు సందర్భానుసారం భాష ప్రయోగాన్ని అర్థం చేసుకొనుటకు సహాయం చేసేవి కలవు.

**జాతీయములు :**

***మీతా కథలో వచ్చిన రెండు వాక్యాలవైపు పిల్లల దృష్టిని ఆకర్షింపజేసింది.***

- వారిని చూడడంతోనే రైతు యొక్క మెదడు మొద్దుబారింది.
- సింహం యొక్క మెదడు మొద్దు బారిపోయింది.

***మీతా పిల్లలను అడిగింది***

- ఈ రెండు విషయాలను వేరే విధంగా చెప్పవచ్చా?
- "మెదడు మొద్దుబారిపోయింది" దీని అర్థమేమిటి?
- భయపడే విషయాన్ని చెప్పడానికి వేరేపద్ధతులు ఎమైనా ఉన్నాయా?

SCERT TELANGANA

మీతా పిల్లలతో కలసి భయపడే భావాన్ని వ్యక్తపరచే మరికొన్ని జాతీయాలు పంచుకొన్నది మరియు నిర్ధిష్ట భాషా ప్రయోగము అనగా జాతీయాల ప్రయోగాన్ని అర్థం చేసుకొనుటలో సహాయము చేసింది.

- రైతు కాలిక్రింది నేల జారిపోయినది
- సింహము యొక్క ప్రాణాలు ఇంకిపోయినవి
- తోడేలు కళ్ళముందు చీకట్లు కమ్మినవి

మీతా పిల్లలతో మీకు భయం కలిగిన సందర్భాల గురించి తెలియజేయమని కోరింది.

ఉన్నత తరగతులలో జాతీయాలనుపయోగిస్తూ కథ, వ్యాసం, అనుభవాలు రాయమని చెప్పవచ్చు. వాస్తవంగా కథను మనం ఎంతైతే చదువుతామో అంతగా భాష యొక్క వివిధ సందర్భాలు చూసే కారణాలు మరియు అర్థము కూడా దొరుకుతాయి.

**అనువర్తనము (విషయానికి సంబంధించిన నిర్ధిష్ట పదకోశ రిజిష్టర్)**

కథలో బిత్తో చేతిలో పిల్లలు కొడవలి చూశారు. పిల్లలతో కొడవలి ఎలా ఉపయోగిస్తారు? అనే దాని గురించి సంభాషించవచ్చు. మీ ఇంట్లో కూడా కొడవలి ఉందా? / దానిని ఎవరు ఉపయోగిస్తారు? / కొడవలితో ఏమేమి చేస్తారు? మొదలగునవి. పిల్లలకు మరికొన్ని పనిముట్లు (ఉపకరణాలు) (దోకుడుపార, సుత్తి, రంపము, స్క్రూడ్రైవర్ మొదలగునవి) బొమ్మలు చూపి వాటిపేర్లు, ఉపయోగం గురించి మాట్లాడించవచ్చు. ఈ విధంగా పిల్లలు మిగతా విషయాలు / పనులతో ముడిపడిన పదకోశం (అనువర్తనం / రిజిష్టర్)తో కూడా పరిచితులౌతారు. మరియు ఆ పనుల గురించి సంభాషణ జరిగేటపుడు వాటికి ముడిపడిన పదకోశం మరియు భాషా ప్రయోగంతోకూడా పరిచయమవుతుంది.

**ఆలోచన – అంశాలు**

- భాష నేర్చుకొనేటపుడు మిగతా అంశాలపై కూడా అవగాహన పెరుగుతుంది. దీనిని మీరు సమర్థిస్తారా? అయితే ఎందుకు?
- 'సాహసి బిత్తో' కథ చుట్టూ గలమొత్తం తరగతి ప్రక్రియలలో వినుట–చెప్పుట, చదువుట–రాయుట కూడా ఇమిడి ఉన్నాయి.

ఈ ప్రక్రియలో మూల్యాంకనం కూడా ఇమిడి ఉంది. మీతా తన తరగతి పిల్లలతో ఎన్నైతే భాషా ప్రక్రియలు నేర్పారో వాటిలో ఆ అవలోకనాల ద్వారా పిల్లల భాషా మూల్యాంకనం ఆధారంగా అవసరానుగుణంగా వారికి తగిన సహాయం చేయగలుగుతూపోయింది. మీతా భాషా మూల్యాంకనం చేసేటపుడు అనేక మూల్యాంకన అంశాలను దృష్టిలో పెట్టుకొన్నది. మనం పట్టిక ద్వారా ఆ మూల్యాంకన అంశాలను తెలుసుకునే ప్రయత్నం చేద్దాం!



SCERT TELANGANA

### భాష మూల్యాంకన అంశాలు

| వినుట - చెప్పుట | చదువడం | రాయడం |
|---|---|---|
| • ధైర్యంగా మరియు ఆసక్తికరంగా ఇతరుల మాటలు వినుట. • విని తమ ప్రతిస్పందనలను వ్యక్తపరచే చొరవ తమ భాషలో ఆత్మవిశ్వాసముతో తమ మాటలు (భావాలు) చెప్పుట. • లక్ష్య భాషలో తన భావాలు చెప్పుట • తన మాటలకు తర్కంజోడించడం వ్యక్తీకరించే ఆలోచనలో వాస్తవికత మరియు నూతనత్వం • ఆలోచనలలో క్రమబద్ధత, చెప్పడంలో స్పష్టత, తగిన హెచ్చు తగ్గులు, వేగం ప్రవాహముతో తన భావాలు చెప్పుట | • చదవడంపట్ల ఉద్రేకం / ఆసక్తి అంచనావేస్తూ చదువడం • చదివేటపుడు విభిన్న యుక్తుల ప్రయోగం • చదివిన సామాగ్రితో అర్థాల నిర్మాణం • సహజ హెచ్చు తగ్గులు, ప్రవాహం మరియు వేగంతో భావానుగుణంగా చదవడం చదివిన సామాగ్రి గురించి తన ప్రతిస్పందన / అభిప్రాయం మొదలైనవి వ్యక్తపరచుట, | • రాయడంలో ఉద్విన్నత / ఉద్రేకం • సందర్భాన్నిబట్టి శబ్దాలు మరియు వాక్యాల ఎంపిక • వ్యక్తీకరణ, భావాలలో వాస్తవికత, నూతనత్వం మరియు ఊహాశక్తి • ఆలోచనలలో క్రమబద్ధత స్వీయ నియంత్రణతో రాయగలుగుట • విరామ చిహ్నాల ప్రయోగం |

భాషా మూల్యాంకమునకు సంబంధించి పైన ప్రస్తావించబడిన అంశాలు అంతిమం కావు. తరగతి మరియు పిల్లల స్థాయి మరియు భాషకు సంబంధించిన తరగతి ప్రతిస్పందనలు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలు. పిల్లల ద్వారా భాష ప్రయోగం, అది మౌఖిక భాషైనా, లిఖిత భాషైనా. పిల్లల సందర్భంలోనే వాళ్ళ మూల్యాంకనం జరగాలి. పిల్లల మధ్య పోలికలు సరియైనవికావు. ఎందుకంటే భాష యొక్క మూల్యాంకనం నుండి లభించిన సమాచారం ద్వారా పిల్లలకు అవసరానుగుణంగా సహాయం అందించబడుతుంది. మూల్యాంకనం ద్వారా లభించిన సమాచారాన్ని ఇతర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు పిల్లలకు పంచాలి. దానివల్ల పిల్లల భాషాభివృద్ధిలో అందరూ తమవంతు పాత్ర నిర్వహించే అవకాశం సూచిస్తుంది.

### భాషా తరగతి గది - కవితలు

కవిత మనుష్యుల భావాల సహజ వ్యక్తీకరణ. కవిత చెప్పడం శాయరీలు చెప్పడం మరియు దాని ప్రభావంతో ఆనందించుట మరియు రోమాంచితులు చూస్తుంటాం. మన జీవితంలో లయ మరియు సంగీతంలా కలిసి ఉంటాయి. అప్పుడప్పుడు బాలగేయాలు, పాటలు మరియు గజల్ ఎప్పుడయినా భక్తిపదాలు మరియు భజనల రూపంలో ఉంటే ఎపుడయినా కార్యరూపములో కవిత మన సహచరిగా మారిపోతుంది. అందువల్ల కవితా శిక్షణ ఒక సాహిత్యశైలి యొక్క శిక్షణమాత్రమే కాదు. దీనియొక్క ఆశయం జీవితాలలో గల లయ, సంగీతము మరియు ప్రవాహాన్ని స్పృశించుట. విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల మధ్య గల చెలిపిదనాన్ని పటిష్టపరచడం.

### కవిత చదివే - చదివించే ఉద్దేశ్యం

- సాహిత్యము యొక్క ఇతర శైలులతో పోల్చితే కవితయొక్క నిర్మాణాన్ని అర్థంచేసుకొనుట
- కవితలో దాగిన శబ్దం, అర్థం, లయ మొదలగు వాటి సంబంధాలను గుర్తించుట
- తగిన హెచ్చు తగ్గులతో చదువడం (ప్రత్యేకించి ఆధునిక కవిత సందర్భంలో)

- విద్యార్థులలో గల సంగీత, లయ, తూకము, (రైమ్) మొదలగు వాటి అవసరం
- కవితలో గల ఊహాత్మకత, ధ్వన్యాత్మకత, ఇంద్రియ సౌందర్య సాక్షాత్కారం చేయుట
- కవిత చదువడం మరియు రాయడం పట్ల ఆసక్తి పెంపొందించుట
- అలాంటి మరికొన్ని కవితల అర్థం మరియు విశ్లేషణను అర్థం చేసుకొనేలా చేయడం
- కవి కాలం మరియు వారి కవితల సంబంధాన్ని అర్థం చేసుకొనేలా చేయడం
- ప్రక్రియ రూపంలో కవిత మరియు దాని వారసత్వాన్ని తెలుసుకోవడం
- భాష యొక్క వివిధ రూపాల గురించి తెలుసుకొనుట

ప్రాథమిక తరగతులలో భాష నేర్చుకొనుట – నేర్పుట యొక్క ప్రక్రియను అర్థం చేసుకొనుటకు 'కథ మరియు చదివే రాసే అవకాశాలు' వీడియో చూడవచ్చు. దీనియొక్క లింక్ ncerc.nic.in/html/primary.html

**చదువడం – చదివించడం యొక్క సంసిద్ధత :**

ఏదైనా పాఠాన్ని చదివించే ముందు ఒక సమర్థ మరియు మంచి అధ్యాపకుడు సంసిద్ధుడై ఉంటాడు. సంసిద్ధత అనేది ఒక రకమైన శిక్షణాతీరు యొక్క అంచనా. అంటే అవసరానుగుణంగా బోధనోపకరణాల గురించి అంచనావేసి తనను తాను సిద్ధం చేసుకొనుట / సమర్థుడుగా మారుట. దీనిలో చదివించబోయే విషయం యొక్క సందర్భంలో అవసరమైన సమాచారంతో తనను తాను నవీకరించుకొనుట కూడా కలదు. ఉపాధ్యాయుడు తలచుకుంటే విషయ ప్రాముఖ్యత అనుసారంగా ఏ విధమైన ఫార్మట్‌లోనైనా విషయానికి సంబంధించిన అవసరాల జాబితా తయారు చేసి ఉపయోగించగలడు. దానికి అనుగుణంగా ప్రణాళిక చేయవచ్చు. ఉదాహరణకు 'ధ్వని' కవితను దృష్టిలో ఉంచుకొని సంసిద్ధత అనుసరించి సూచిక కింద ఉంది. దీనిని ఉపాధ్యాయుడు అవసరానికనుగుణంగా సవరించుట / మార్పుచేయుట / తీసివేయుట చేయవచ్చు.

- ఛాయావాద్, సూర్యకాంత్ త్రిపాఠినిరాలా మరియు 'ధ్వని' కవితకు సంబంధించి సమాచారం నవీకరించుట / విస్తరించుట చేయాలి. దానితోపాటు రచనావళి నుండి 'ధ్వని' కవితను చదువాలి మరియు సంగ్రహించాలి. కవినిరాలా యొక్క జీవిత సంఘర్షణ యొక్క సమాచారం సేకరించాలి. మరియు 'ధ్వని' కవితకు దీనికి సంబంధాన్ని తెలుసుకోవాలి.
- 'ధ్వని' కవితకు సంబంధించిన దృశ్య, శ్రవణ పాఠం, సహ కవితల సంగ్రహణ మరియు I.C.T. కలయిక. యొక్క ఉపయోగ సందర్భములో
- విద్యార్థులు మరియు కీ రిసోర్స్ పర్సన్‌తో జరిగే కార్యకలాపాల ప్రణాళిక మరియు రూపురేఖ నిశ్చయించాలి.
- దృశ్య–శ్రవణ, చార్ట్, పోస్టర్ (గోడపత్రిక), బొమ్మ, ప్రాజెక్ట్, మూల్యాంకనం మొదలగు వాటిని అంచనా వేయుట, ప్రోగుచేయుట మరియు రూపురేఖ నిశ్చయించాలి.
- పైన తెల్పిన ఏర్పాట్లు చేస్తూనే ప్రథమభాష, ద్వితీయభాష, మరియు తృతీయభాషను కూడా దృష్టిలో ఉంచుకోవలసి ఉంటుంది. ద్వితీయ మరియు తృతీయ భాష కొరకు భాష యొక్క వాతావరణం అత్యంత అవసరము. దీనికొరకు I.C.T. మరియు భాషా వాతావరణం సృజనకొరకు ఇతర బోధనోపకరణాలను ఉపయోగించవచ్చు.

SCERT TELANGANA

- కవితలో వచ్చిన కొన్ని ప్రత్యేక భాషా ప్రయోగాల వైపు దృష్టి నిలుపుటకు కార్యక్రమాల ప్రణాళిక తయారు చేయాలి. కవిత చదువడం – చదివించడం యొక్క పద్ధతుల గురించి మాట్లాడుకొనుటకు మనము నిరాలా యొక్క 'ధ్వని' (వసంత్ భాగ్–3, తరగతి–8)ని ఉదాహరణగా తీసుకొందాం.

आइए! कविता पढ़ने-पढ़ाने के तौर-तरीकों पर बात करने के लिए हम निराला की कविता 'ध्वनि' (वसंत भाग–3, कक्षा–8) को उदाहरणस्वरूप लेते हैं—

**Exampler-7**

## 1 ध्वनि

अभी न होगा मेरा अंत
अभी-अभी ही तो आया है
मेरे वन में मृदुल वसंत–
अभी न होगा मेरा अंत।

हरे-हरे ये पात,
डालियाँ, कलियाँ, कोमल गात।
मैं ही अपना स्वप्न-मृदुल-कर
फेरूँगा निद्रित कलियों पर
जगा एक प्रत्यूष मनोहर।

पुष्प-पुष्प से तंद्रालस लालसा खींच लूँगा मैं,
अपने नव जीवन का अमृत सहर्ष सींच दूँगा मैं,

द्वार दिखा दूँगा फिर उनको।
हैं मेरे वे जहाँ अनंत–
अभी न होगा मेरा अंत।

*–सूर्यकांत त्रिपाठी 'निराला'*



नीचे दिए गए लिंक को क्लिक कर आप 'ध्वनि' कविता से संबंधित वीडियो देख सकते हैं एवं पाठ भी सुन सकते हैं— https://nroer.gov.in/55ab34ff81fccb4f1d806025/page/58104d6c16b51c23fb29ef1a (वीडियो)

http://ncert.nic.in/textbook/textbook.htm?hhvs1=1-18 (कविता क्यू आर कोड सहित)

SCERT TELANGANA

**गतिविधि 1— बातचीत के बिंदु**

- कविता सुनते हुए इसकी किन विशेषताओं की ओर आपका ध्यान आकृष्ट हुआ?
- पाठ्य-पुस्तकों में विधा के रूप में कविताएँ क्यों रखी जाती हैं?
- कविता सुनने मात्र से कविता के विषय-वस्तु की कुछ अनुमान आप लगा पाए?

चर्चा के बिंदुओं को आधार बनाते हुए कक्षा में कविता के पढ़ने-पढ़ाने के उद्देश्यों का उल्लेख किया जा सकता है। साथ ही भाषा और साहित्य के माध्यम से विद्यार्थियों में जिन कौशलों को विकसित करने की अपेक्षा है उनकी भी चर्चा की जा सकती है।

